19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం 1 డిసెంబరు 2025 | పేజీలు 8

# ఇదేం పని అద్దయ్య?!




**పేదలకు ఉచితంగా కార్పొరేటర్ వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. కానీ ఆచరణలో మాత్రం ఆ ఆశయం నీరుగారిపోతోంది. జిల్లాలో పేదల పెద్దాసుపత్రిగా ఉన్న ఒంగోలులోని జీజీహెచ్ (రిమ్స్)లో ఇంటి పెద్దలే ఇంటి దొంగలుగా మారారు. శానిటేషన్ విభాగంలో భారీ స్కామ్‌కు సూత్రధారులుగా మారి ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధుల్లో లేకున్నప్పటికీ టెక్నాలజీతో ఎఫ్ఆర్ఎస్‌ను మాయాజాలం చేసి జీతాలు డ్రా చేస్తున్న ఉద్ధాంతం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇంటి పెద్దలే ఇంటి దొంగలుగా మారడంతో జీజీహెచ్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. అవినీతి రాజ్యమేలోంది.**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని జీజీహెచ్ (రిమ్స్) వైద్యశాలలో అవినీతి రాజ్యమేలోంది. వైద్య సేవలు పక్కన పెడితే అక్రమ సొమ్ము కోసం జీజీహెచ్ పెద్దలు అడ్డదారులు తొక్కారు. సూపరింటెండెంట్ స్థాయి అధికారుల నుండి సూపర్‌వైజర్ల స్థాయి వరకు అందరూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రైవేట్ ఏజెన్సీతో కలిసి పారిశుద్ధ్య విభాగంలో భారీ స్కాంకు తెగపడ్డారు.

చెన్నైకు చెందిన ఆల్ సర్వీస్ గ్లోబల్ కంపెనీ వారు ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో జీజీహెచ్‌లో శానిటేషన్ విభాగాన్ని టెండర్ ద్వారా దక్కించుకున్నారు. ఈ టెండర్ ప్రక్రియ మూడేళ్ల పాటు ఉంటుంది. జీజీహెచ్‌లోని ఆసుపత్రి, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టేం దుకు కార్మికులను నియమించాలి. మూడు ప్రాంతాల్లో క్లీనింగ్‌కు సంబంధించి సుమారు 298 మంది పారిశుద్ధ్య కార్మికులు అవసరం. కాని ప్రస్తుతం ప్రస్తుతం పారిశుద్ధ్య విధుల్లో ఉన్నది 212 మంది కార్మికులు మాత్రమే.





**అసలేం జరుగుతోంది...**

ప్రకాశం జిల్లాకు పెద్దాసుపత్రిగా ఉన్న ఒంగోలులోని జీజీహెచ్ (రిమ్స్) వైద్యశాలలో అవినీతి రాజ్యమేలుతోంది. వైద్యం మాట కొంచెం పక్కన

మిగతా 6లో

- పారిశుద్ధ్య విభాగంలో పెద్దస్కామ్
- ప్రైవేట్ ఏజెన్సీతో కలిసి కుమ్మక్కు
- అధికారిక లెక్కల్లో 289 మంది కార్మికులు
- విధుల్లో 212 మంది మాత్రమే
- విధుల్లో లేని 77 మంది నెలవారీ జీతాలు డ్రా
- ఏవో అద్దయ్య కనుసన్నల్లో ప్రభుత్వ సొమ్ము లూటీ
- రిమ్స్‌లో అధ్వానంగా పారిశుద్ధ్యం, పట్టించుకోని ఏజెన్సీ
- దాతలు అందించిన వీల్‌చైర్లు, స్ట్రెక్చర్లతో చెత్తా చెదారం తరలింపు
- ఫిర్యాదులొస్తున్నా తీరు మార్చుకోని జిజిహెచ్ అధికారులు
- కలెక్టర్ విచారణలో అవినీతి గుట్టయ్యేనా..

# జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

## దిత్వా తుపాను నేపథ్యంలో ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి

సూర్యప్రతినిధి, బాపట్ల

దిత్వా తుపాను నష్టాన్ని తగ్గించడానికి జిల్లా యంత్రాంగమంతా సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దిత్వా తుపాను హెచ్చరికతో ముందస్తు జాగ్రత్త చర్యలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆదివారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్షించారు. గత తుపాను అనుభవాలతో మరింత సమర్థంగా, అధికారులు స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తం కావాలన్నారు. జిల్లాలో అద్దంకి, చిన్నగంజాం మండలాలకు హై అలర్ట్ ఉందన్నారు. గత తుపానులో జిల్లా యంత్రాంగమంతా కలెక్టర్ నాయకత్వంతో సమష్టిగా పని చేశారని అభినందించారు. అదే మాదిరిగా



రానున్న భారీ వర్షాలను సమర్థంగా ఎదుర్కోవడానికి సంసిద్ధం కావాలన్నారు. జిల్లాలో తీర ప్రాంతం అధికంగా ఉన్నందున ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయి, బోట్లు అన్ని తీరానికి వచ్చాయా లేదా పునఃపరిశీలన చేయాలన్నారు. మత్స్యకారులను

మిగతా 8లో

# మెప్మాలో అవినీతి దొంగల భరతం పడతాం

- పది రోజుల్లో విచారణ పూర్తి, దోషులను బయటకు లాగుతాం
- అధికారులు ఉంటే సస్పెండ్, పార్టీ వాళ్ళు ఉంటే అరెస్టు చేస్తాం
- మెప్మా అవినీతి విషయాన్ని రాజకీయం చేయవద్దు
- మీడియాతో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్ : త్వరలో మెప్మాలో అవినీతి దొంగల భరతం పడతామని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మరో మారు స్పష్టం చేశారు. ఆదివారం ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. మెప్మాలో తారా స్థాయిలో అవినీతి జరిగింది. ఈ

మిగతా 8లో

శ్రద్ధాంజలి
పేదలపెన్నిధి సుబ్బరామన్నా
మీ వ్యక్తిత్వం ఓ తరగని స్ఫూర్తిశిఖరం...
మీ అంకితభావం సదా అనుసరణీయం..
30వ వర్ధంతి
సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
కుటుంబ సభ్యులు
మరియు అభిమానులు

కీ॥శే॥ శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గారు
ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు
తేది : 01-12-2025 సోమవారం ఉ॥ 10.00 గం॥లకు
ఒంగోలు పి.వి.ఆర్. మున్సిపల్ బాలుర హైస్కూల్ ఆవరణలో
మహనీయులు కీ॥శే॥ మాగుంట సుబ్బరామరెడ్డి గారికి స్మృత్యంజలి ఘటిస్తూ...
సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమములు జరుగును.
అందరూ ఆహ్వానితులే...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఆటల పోటీలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్రశిక్షా వారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా స్థాయి ఐ.ఈ.డి కో ఆర్డినేటర్ మట్టా జ్యోత్స్న ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం యం.ఈ.ఓ లు పులి లాజరు,నీలం దేవరాజు ల అనుమతితో బాపట్ల జిల్లా స్థాయి ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఆటల పోటీలు బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ఆవరణ లో నిర్వహించ బడ్డాయి.ఈ ఆటల పోటీలకు భట్టిప్రోలు మండలం నుండి ఈమని.సందీప్ రన్నింగ్ నందు ద్వితీయ స్థానం,ఆకురాతి యోగేష్ అనంత్,లాంగ్ జంప్ నందు ప్రథమ స్థానం,అమర్తలూరి.సుశాంత్ షార్ట్ పుట్ నందు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడమైనది. బాలికల విభాగం నుండి సిరిబోయిన. దివ్య షార్ట్ పుట్ నందు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడమైనది. మరియు పార్టిసిపేషన్ సర్టిఫికేట్ పొందడమైనది. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ శ్రీరాముల పురుషోత్తం మాట్లాడుతూ ఈ ఆటలు చిన్నారుల ఆత్మస్థైర్యానికి ప్రతీకలన్నారు. తదుపరి ఐ.ఈ.డి.కో ఆర్డినేటర్ మట్టా.జ్యోత్స్న మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారులను అక్కున చేర్చుకుని వారి సామర్థ్యానికి తగిన ఆటలలో తర్ఫీదు ఇచ్చి ఆటలలో వారిని పాల్గొనే టట్లు చేసిన ఐ.ఈ.డి టీచర్స్ కె.రత్నాకర్,డి.మేరీ ఇవాంజలిన్ లు ఎంతో అభినందనీయులని ఈ ఆటల పోటీలకు చిన్నారులను తీసుకునీవచ్చిన తల్లి తండ్రులు కూడా ఎంతో ప్రశంసనీయులని కొనియాడారు.

## రైతన్నలకు అందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే మిల్లర్లు వారి ఇష్ట రాజ్యంగ వ్యవహరించటంతో,కొనుగోలు కేంద్రాలు రైతులకు అందని ద్రాక్ష పండులా మిగిలిపోతున్నాయని తెలుగు దేశం పార్టీ రైతు నాయకులు గోపాలం సుబ్బారావు విమర్శించారు. ఆదివారం వేమూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసుకెళ్తుంటే తమ టార్గెట్లు పూర్తయినయి అంటూ గంటల తరబడి మిల్లర్ దగ్గర కాలయాపన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయన్నారు.ఒక్కోసారి తీసుకెళ్లిన ధాన్యాన్ని మరుసటి రోజు కూడా దిగుమతి చేసుకోవడం లేదని విమర్శించారు.మిల్లర్లు తమ సొంతంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని కూడా రైతు సేవ కేంద్రం ల సిబ్బంది సహకారంతో ప్రభుత్వ మద్దతు ధర పొందే విధంగా చేసుకుంటున్నారన్నారు. ఇందుమూలంగా నిజమైన రైతులకు ధాన్యం అమ్ముకోవాలంటే రోజుల తరబడి పడుతుందని,అది కూడా మిల్లర్లు తీసుకుంటారో లేదో తెలియక వచ్చిన కాడికి తెగ నమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి రైతులకు సముచిత న్యాయం జరిగే విధంగా కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని గోపాలం సుబ్బారావు సూచించారు.



## విద్యార్థులకు ట్రోఫీ అందజేసిన సిఐ

చీరాల, మేజర్‌న్యూస్: క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆటలపోటీలలో పోటీపడటమై కాకుండా చదువులో సైతం విద్యార్థులు పోటీపడి చదివి ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చీరాల వన్ టౌన్ సీఐ సుబ్బారావు తెలిపారు. చీరాలలోని పెరిరాస్ స్కూల్ లో మూడవ మిస్టర్ మిసెస్ పెరిరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఇంటర్ స్కూల్ టోర్నమెంట్ నవంబర్ 28, 29 తేదీలలో జరిగింది. ఈ పోటీలలో బాలికల కబడ్డీ, బాలుర క్రికెట్ టోర్నమెంట్స్ ను నిర్వహించారు.బాలికల కబడ్డీ పోటీలలో ఎనిమిది జట్లు పాల్గొనగా ఫైనల్లో ఎస్ ఏ ఆర్ ఆర్ ఎం విఠల్ నగర్ స్కూల్ విద్యార్థులు పెరిరాస్కూల్ విద్యార్థులు పోటీలో తలపడగా పెరిరాస్ స్కూల్ విద్యార్థులు ఫైనల్లో గెలిచి కప్పు కైవసం చేసుకున్నారు. బాలుర క్రికెట్ లో 8 జట్లు పాల్గొనగా ఫైనల్ లో మదర్ దెరిస్సా స్కూల్ కొత్తపేట, పెరిరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జట్లు పాల్గొనగా పెరిరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా చీరాల ఒకటవ పట్టణ సీఐ సుబ్బారావు విజేతలకు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెరిరా స్కూల్ కరస్పాండెంట్ జరార్డ్, స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రసన్న, వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి,పిఈటి శాంతి వరప్రసాద్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భట్టిప్రోలు గ్రామ అభివృద్ధికి మంజూరైన కోట్ల నిధులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మేజర్ పంచాయతీగా పేరెన్నికగన్న భట్టిప్రోలు గ్రామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయటం జరిగిందని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం పార్టీ సీనియర్ అభిమాని కుంచె వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 17 నెలల కాలంలో రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలు నిధులు మంజూరై గ్రామంలోని పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు సహకారంతో విఠలేశ్వర నగర్‌లో సిసి రోడ్ల నిర్మాణానికి రూ 40 లక్షలు, అద్దేపల్లి దళితవాడలో రెండు సిమెంట్ రోడ్లకు రూ 10 లక్షలు,రైలుపేట దళితవాడ లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 10 లక్షలు అదేవిధంగా మొత్తం రెండు కోట్ల రూపాయలు అభివృద్ధి పను లకు మంజూరయ్యాయని సాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయసీలరావు, భట్టిప్రోలు సాగునీటి వినియోగ దారుల సంఘం ఉపాధ్యక్షులు డొక్కు శ్రీనివా సరావు,భట్టిప్రోలు సాగునీటి వినియోగ దారుల సంఘం డైరెక్టర్లు ఆదిన బసవపు న్నయ్య,యార్లగడ్డ పాండు రంగారావు, కసుకుర్తి గోవిందు, గ్రామపం చాయతీ పాలకవర్గ సభ్యులు ఇస్మాయిల్,సువ్వ బాబురావు,ఇర్ఫాన్ బేగ్,కంభం సుధీర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాహితీ ప్రతిభా పురస్కారం అందుకున్న 'పుట్టంరాజు'




అద్దంకి, మేజర్‌న్యూస్: కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) ఆధ్వర్యంలో జరిగిన 19వ వార్షికోత్సవ వేడుకలు మరియు మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఒంగోలు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని యన్.టి.ఆర్ కళాక్షేత్రంలో జాతీయస్థాయి ప్రతిభా పురస్కారాలను ఆదివారం ఘనంగా ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన తొమ్మిది మంది సాహితీ ప్రముఖుల్లో అద్దంకికి చెందిన కవి, గజల్ రచయిత, విశ్వావసు ఉగాది పురస్కార గ్రహీత పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి డా. వంకాయలపాటి రామకృష్ణ స్మారక సాహితీ ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, అవనిగడ్డ ఎమ్మెల్యే, పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్ గార్లు పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు మాట్లాడుతూ "సాహితీ రంగంలో విశిష్ట కృషి చేసిన ప్రతిభావంతుల్ని గౌరవించడం కళామిత్ర మండలి లక్ష్యం" అని అన్నారు. ఈ సందర్భం గా సాహితీ కౌముదీ గౌరవాధ్యక్షులు వారణాసి రఘురామశర్మ, కార్యదర్శి కె.వి. పోలిరెడ్డి, సృజన అధ్యక్షులు గాడేపల్లి దివాకరదత్తు, పాలపర్తి జ్యోతిష్మతి, ధేనువకొండ సుబ్బయ్య తదితరులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి అభినందనలు తెలిపారు.



## ఉపాధ్యాయుడికి సత్కారం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఈనెల 29వ తేదీ బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి పారా ఈవెంట్స్ సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన నిజాంపట్నం మండల భవిత కేంద్రం సహిత విద్య ఉపాధ్యాయుడు వేల్పుల విజయకుమార్ ని బాపట్ల సమగ్ర శిక్ష సహిత విద్యా సమన్వయ కర్త ఎం. జోస్నా, కమ్యూనిటీ మొబైలైషన్ అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్టి స్టాటికల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఉర్దూ అకాడమిక్ ఆఫీసర్ సమగ్ర శిక్ష సిబ్బంది అందరూ కలిసి విజయ్ కుమార్ ని సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభాచంద్,జి. శేషగోపాలం స్థానిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉమా మహేష్, కల్పనా, తదితరులు విజయ్ కుమార్ కి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహేంద్రనాథ్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటూ విశ్వాసం గెలుచుకున్న టిడిపి చీరాల అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్‌కు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి నాయకులు ఆదివారం ఆయనను కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ కాలేషా మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమానికి మహేంద్రనాథ్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సహాయం అందిస్తున్న ఆయన సేవా దృక్పథం అందరికీ ఆదర్శమని ప్రశంసించారు. వికలాంగుల సమస్యలను అర్థం చేసుకుని వారికి తోడుగా నిలుస్తూ సేవ చేస్తోన్న మహేం ద్రనాథ్ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపా దించుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్, బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు, నాయ కులు పి. అనిల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## స్వాములకు చద్ది ఏర్పాటు చేసిన విన్నకోట సురేష్

బాపట్ల మేజర్‌న్యూస్: అయ్యప్పలు స్వాములు 41రోజులు మండల కాలం దీక్ష ముగించుకొని శబరి గిరి యాత్రకు ఆదివారం బయలుదేరారు వీరందరూ అగ్రహారంలో వేంచేసి ఉన్నా శ్రీ గంగా పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రసాద్ స్వామి చేత ఇరుముడి కట్టించుకొని బయలుదేరిన శుభ సందర్భంలో స్వాములు అందరికీ మధ్యాహ్నం చద్ది కార్యక్రమాన్ని మన జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఏర్పాటు చేశారు. స్వాములు అందరితో కలిసి చద్దిని స్వీకరించారు. వారి ఆశీర్వాదాలు తీసుకున్న విన్నకోట సురేష్.

## కాలువ కట్టలను పరిశీలించిన ఆర్డీఓ



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: దిత్వా తుఫాన్ ప్రభావం వలన బాపట్ల జిల్లాకి ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు , మీడియం, మైనర్ ఇరిగేషన్ కాలువలు సజావుగా పారుదల జరుగుతుందీ లేనిది ఆదివారం ఆర్డీవో గ్లోరియ, డీఎస్పీ రామాంజనేయులు, తహసీల్దార్ ఎస్.కె సలీమా, మండల సర్వేయర్ లక్ష్మి నారాయణ అప్పికట్ల పాయింట్ దగ్గర నల్లమడ డ్రైన్ ను పరిశీలించారు. ఎటువంటి సమస్య వచ్చినా ఇరిగేషన్ మరియు డ్రైనేజ్ అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవలసినదిగా ఆర్డీవో గ్లోరియ సూచించారు. డ్రైనేజీ అధికారులు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్ న్యూస్: ప్రతి సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని డిసెంబర్ 1న సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి రాదలచినవారు ఈ విషయాన్ని గుర్తించాలని తెలిపారు.



## సూర్యలంక బీచ్ తాత్కాలికంగా మూసివేత

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్:దిత్వా తుపాను ప్రభావం కారణంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బాపట్ల సూర్యలంక సముద్ర తీరాన్ని (బీచ్) తాత్కాలికంగా మూసివేయటం జరిగినదని మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలియజేయడమైనది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు బీచ్ తాత్కాలికంగా మూసివేయబడే ఉంటుందని తెలియజేయడమైనది. భక్తులు పర్యటకులు ఇది గమనించాలని కోరారు.

# స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అండగా నిలుస్తాం

## మొబైల్ టెక్నీషియన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## అసోసియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణ మొబైల్ టెక్నీషియన్స్ అందరూ కొత్తగా ఏర్పాటు చేసుకున్న అసోసియేషన్ ముఖ్యసమావేశానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని శ్రీవెంగమాంబ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులందరూ ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ మొబైల్ టెక్నీషియన్స్ అందరూ ఒక్కతాటిపైకి వచ్చి అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమని అన్నారు. ఏ సభ్యుడికి కష్టం వచ్చినా, మిగతా సభ్యులందరూ అండగా నిలవాలని సూచించారు. అసోసియేషన్ కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే నాగేశ్వరావు భరోసా కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అసోసియేషన్ నిర్వహించుకోవాలని, అలాగే పదవులన్నీ ఏకగ్రీవాలు చేసుకోవడం వల్ల ఐకమత్యం పెరుగుతుందని వివరించారు. టెలికాం రంగంలో రోజురోజుకు విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా టచ్ మొబైల్స్ రిపేర్ల పై శిక్షణ పొందాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. నెల్లూరు సిటీలో ఏర్పాటు చేసిన విధంగా, చిరు వ్యాపారాలన్నీ ఒకే చోట నిర్వహించుకునేలా, కందుకూరులో కూడా స్మార్ట్ బజార్, అలాగే ఆటోనగర్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని నాగేశ్వరావు తెలిపారు. ఆ రెండింటి ఏర్పాటుకు స్థలాలను అన్వేషిస్తున్నామని త్వరలోనే అవి కార్యరూపంలోకి వస్తాయని ఎమ్మెల్యే తెలియజేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. మొబైల్ టెక్నీషియన్స్ కు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చివరగా అసోసియేషన్ లోగోను ఎమ్మెల్యే ఆవిష్కరించి, సభ్యులందరికీ ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి కందుకూరు అధ్యక్షులు రియాజ్, ఉపాధ్యక్షులు షేక్ సలాం, సెల్ వరల్డ్ షాప్ నిర్వాహకులు శ్రీకాంత్ పలువురు మొబైల్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.



## మాక్ అసెంబ్లీ హెూం మినిస్టర్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు

గిద్దలూరు మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల కు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్య క్రమం లో హెూమ్ మినిస్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన గిద్దలూరు మండలం పాముల పల్లె చెందిన శంకరయ్య కుమార్తె రమ్య కనబరచిన ప్రతిభకు గిద్దలూరు భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో వారి హౌస్ నందు శాలువాతో సన్మానించి స్వీట్ అందించి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ విషయాలలో గుర్తింపు తీసుకొని తల్లి దండ్రులకు, గిద్దలూరు కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరడం జరిగింది. ఇదే పోలింగ్ బూత్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మనసులో మాట (మన్ కీ బాత్) ను వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ,మాజీ జిల్లాఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి, జిల్లా మాజీ మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాధర్‌వలి షఫీ, ఓబిసి మోర్చ మాజీప్రధాన కార్యదర్శి బాదుల్ల, ఓబిసి మోర్చ మాజీఉపాధ్యక్షులు కె.ప్రవీణ్‌కుమార్, కొప్పుల నర్సింహులు, జనార్ధన్, భూపాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సీనియర్ అకౌంటెంట్ ఎస్‌వి రంగయ్యకు సన్మానం

కంభం, మేజర్‌న్యూస్: పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నుంచి మినిస్ట్రియల్ స్టాఫ్ ఆధ్వర్యంలో కంభం కార్యాలయం నుండి జూనియర్ అకౌంటెంట్ నుండి ప్రమోషన్ సీనియర్ అకౌంటెంట్‌గా, జిల్లా ఖజానా ఆఫీస్‌కి ప్రమోషన్ మీద వెళ్లిన సీనియర్ అకౌంటెంట్ ఎస్వీ రంగయ్యకి మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రవీంద్రుడు, సీనియర్ అసిస్టెంట్, కిషోర్ టైపిస్టు దూదేకుల ఖాదరవల్లి సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్స్ జగన్మోహన్‌రెడ్డి, కృపాకర్, ఆచారి, ప్రవీణ్, ముని కుమార్, శివనారాయణ, గిరిజ, సుహాసిని, అరుణ కుమారి, ప్రసాద్, రికార్డ్ అసిస్టెన్స్ అయూబ్ ఖాన్, శివ శ్రీ నాయుడు, పంచాయతీరాజ్ జిల్లా కౌన్సిలర్ వన్, ఏపిజిఏ ఉపాధ్యక్షుడు, వజ్ర వెంకటేశ్వర్లు, భాస్కర్, రాఘవ, కోటిరెడ్డి, మస్తాన్, చంద్రకళ, జయమ్మ, జహీరా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఒకరి ఆత్మహత్య

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మృతుడి శవాన్ని సందర్శించిన సీఐ అన్వర్ బాషా ఉలవపాడు గ్రామానికి చెందిన ఓగుబోయిన ప్రసాద్



రొయ్యల చెరువుల వద్ద పనిచేసే వేటపాలెం మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన రాపూరి సాంబశివరావు గత 17 ఏళ్ల నుండి తన భార్య కోటేశ్వరమ్మను వదిలి పెట్టి వేరే మహిళతో అక్రమ సం బంధం పెట్టుకుని, తన కుటుంబ కలహాలతో మన స్థాపం చెంది చనిపోవాలనే ఉద్దేశంతో తాను పని చేసే రొయ్యల చెరువుల వద్ద ఉంటున్న రేకుల రూము ఇనుప కమ్మెకు ఉరివేసుకుని చనిపోయినట్లు, అతని భార్య కోటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పామూరు డిప్యూటీ ఎంపీడీవోగా హజరత్‌అలీ



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా హజరత్ అలీ నియమితులైనారు. 1995లో పామూరు ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా పనిచేసి అప్పుడు నుంచే అంకితభావం కర్తవ్యనిష్ఠతో అందరి ప్రశంసలు విశ్వాసం పొందారు.పని అంటే నాణ్యత, సేవ అంటే ప్రజలకే అనే భావనతో వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రభుత్వం ప్రకటించిన పదోన్నతుల జాబితాలో హజరత్ అలీ పేరు మెరవడంతో పామూరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. నేడు అధికారికంగా పామూరు డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. హజరత్ అలీ బాధ్యతలు చేపట్టడం పామూరులో అభివృద్ధి, పరిపాలన మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని కలిగిస్తోంది. ప్రజల సమస్యలను కార్యాలయ స్థాయిలోనే పరిష్కరించేందుకు పరిపాలనా పనులకు వేగం తీసుకొచ్చేందుకు, సేవలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హజరత్ అలీ సంకల్పం వ్యక్తం చేశారు.

## పెంచలయ్య హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: గంజాయి ముఠా గుండాలు గురైన సిపిఎం పార్టీ కార్యకర్త పెంచలయ్య హత్యకు గురైన వారిని కఠినంగా శిక్షించాలని వాళ్ళ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని, సిపిఎం పార్టీ ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక గాంధీనగర్ 37వ డివిజన్ పరిధిలో సిపిఎం పార్టీ ఒంగోలు నగర్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమానికి ఉద్దేశించి సిపిఎం పార్టీ ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో సిపిఎం పార్టీకార్యకర్త పెంచలయ్య గంజాయి ముఠా హంతకులు పట్టపగలే అతి దారుణంగా హత మార్చడం అనేది దుర్మార్గ చర్యని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ ముఠాలు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కార్యకర్తలు, అధికార పార్టీలో ఉన్న కార్యకర్తలు విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్‌ను యువకులను విద్యార్థుల్ని వ్యాపారం చేసుకుంటూ ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్ గంజాయి ప్రదేశంగా చేస్తొ ఉన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షువహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కె.రమాదేవి, నగర నాయకులు ఎన్.వీరాస్వామి, ఎస్‌డి హుస్సేన్, టి.మహేష్, బి.వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ సభ్యులు రాజేశ్వరి, ఎస్.కె పీరు, టీ.దాసు, కే.గురవయ్య, ఎస్.కె.అమీర్, ఎస్‌కె జబ్బర్, ప్రజాసంఘాల నాయకులు సిహెచ్ వినోద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుపానుపై పోలీసుల ముందస్తు చర్యలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: దిత్వా తుఫాను దృష్ట్యా సముద్ర తీర ప్రాంతమైన మండలంలోని అనంతవరం గ్రామాన్ని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రధానంగా గ్రామం పరిధిలోని వాగులు, కుంటలు, రహదారుల్లో వర్షపు నీరుతో మునిగినప్పుడు గ్రామస్తులు అటువైపు వెళ్ళకుండా గ్రామ ప్రజలను ఎస్సై నాగమల్లేశ్వరరావు అప్రమత్తం చేశారు. తుఫాన్‌కు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామస్తులు బయటికి రాకుండా తుపాను భారీ నుండి తప్పించుకోవాలని తెలిపారు. అత్యవసర సమయంలో గ్రామస్తులు సమాచార తెలియజేస్తే ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశంలో కందుకూరును కలిపినందుకు ఎమ్మెల్యే ఇంటూరి ధన్యవాదాలు



కందుకూరు మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలిపిన సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లాలో భాగమైన కందుకూరు నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం ప్రజల అభిలాషను, ఉద్యోగుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నెల్లూరు జిల్లాలోకి విలీనం చేయడం వల్ల అందరూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన సందర్భంగా, ఈ నిర్ణయం సాధనలో కీలకపాత్ర పోషించి ప్రజల అభిలాషను బలంగా ప్రతిపాదించిన యువ నాయకుడు, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, కందుకూరు డివిజన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.విజయభాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, ట్రెజరర్ రమణయ్య, కార్యవర్గ సభ్యులు సాయి తేజ, శ్రీకాంత్, సింగయ్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మండల బిజెపి కన్వీనర్‌గా రాము



ఉలవపాడు మేజర్‌న్యూస్: జిల్లా ఉత్తర్వుల మేరకు మండల భారతీయ జనతాపార్టీ కన్వీనర్‌గా జిటి రాము ఎంపికైన్నారు. ఉలవపాడు గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లా డుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అనేక ప్రజాసంక్షేమ పథకాల తోపాటు దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలబెడతారన్నారు. పార్టీని అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఆ యన తెలిపారు. మండల కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాముకు పార్టీ వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నా యకులు పొందూరు కృష్ణారెడ్డి, యలమంద, మాజీ అధ్యక్షుడు పి.వెంకటరావు, సత్యం, నాగేంద్ర, నాగచంద్ర, కృష్ణా రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మంత్రికి స్వాగతం పలికిన ఆర్డీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా, తుఫాన్ ప్రభావం పై సమీక్ష సమావేశం నిర్వహించేందుకు బాపట్ల కలెక్టరేటు విచ్చేసిన రాష్ట్ర సమాచార శాఖమంత్రి కోలుసు పార్థసారధి కి స్వాగతం పలికి గౌరవంగామొక్కను అందజేస్తున్న బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, తహసిల్దార్ షలీమా.

## దిత్వా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: 'దిత్వా' తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత ప్రాంత అధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ విద్యుత్ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. అంతేగాకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## వ్యాసరచన పోటీలలో గోల్డ్‌మెడల్ అందుకున్న హారిక

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయిలో సెప్టెంబర్‌లో జరిగిన వ్యాసరచన పోటీలలో పంగులూరు మండలం వరపర్ల గ్రామానికి చెందిన హారిక పాల్గొన్నారు. ఆ పోటీల లో రాష్ట్రస్థాయిలో హారిక గోల్డ్ మెడల్ సాధించారు. పుట్టపర్తి లో స్వామివారి సన్నిధిలో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్ తోపాటు గోల్డ్ మెడల్ ఆమె అందుకున్నారు. ఈ నేపథ్యంలో చిరంజీవి హారికకు అద్దంకి సాయి సేవా సమి తి కన్వీనర్ విజయతోపాటు పలువురు అభినందనలు తెలిపారు.

## నేడు కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ ను నేడు తాత్కారికంగా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ నెల 29 నుండి డిశంబర్ ఒకటవ తేదీ వరకు జిల్లాలో దిత్వా తుఫాన్ వల్ల భారీగా గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదికను పి జి ఆర్ ఎస్ రద్దు చేయడం జరిగిందనిజిల్లా ప్రజలు ఎవ్వరు కూడా సోమవారం జిల్లా కేంద్రానికి సమస్యల అర్జీలను అందజేయుటకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ పెద్దపీట: పొడపాటి తేజస్విని





దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్లమడుగు, చిన్న ఉయ్యాలవాడ గ్రామాలలో టిడిపి కార్యకర్తలు నాయకులతో రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్విని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ ఎల్లవేళలా నియోజకవర్గం లోని ప్రజల సంక్షేమం అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం అయ్యేవరకు డాక్టర్ లక్ష్మీ పోరాటం చేస్తున్నారని ఆమె అన్నారు. సమన్వయంతోనే తెలుగు దేశం పార్టీ బలోపేతమని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సుజనాత్మక సంస్కృతి కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని సూచించారు. దర్శి మండలంలోని కొర్లమడుగు, చిన్న ఉయ్యాలవాడ గ్రామాల్లో తేజస్విని పర్యటించారు. గత ఎన్నికల్లో పార్టీకి పడ్డ ఓట్లు గురించి, పార్టీ బలోపేతం చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనే విషయాల మీద స్థానిక నాయకులతో మాట్లాడారు. గ్రామాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్న అం దరూ కలిసికట్టుగా కూర్చొని మాట్లాడుకొని పరిష్కరిం చుకోవాలని అన్నారు. పార్టీ నాయకులు అందరూ కూడా సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో గొట్టిపాటి లక్ష్మీ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, చిన్నపురెడ్డి వీర నాగిరెడ్డి, రూపినేని రామారావు, గుర్రం బాలకృష్ణ, గొర్రె సుబ్బారెడ్డి, అంబటి గోవిందరెడ్డి, శ్రీధర్ల రమణయ్య, చాతల అయ్యప్ప, రావి కొండలు, రూపినేని వెంకట్రావు, కుమ్మరపల్లి వెంకట్రావు, స్థానిక మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృత్తి కోల్పోయిన చేనేతలకు భూమి పరిహారం ఇవ్వాలి

- ఏఐబిఎస్ జాతీయ సమన్వయకర్త పి.పూర్ణచంద్రరావు డిమాండ్
- వృత్తి కోల్పోతే నెలకు రూ.5 వేలు సరిపోతుందా.?
- చీరాలలో జరిగిన రాష్ట్ర స్థాయి చేనేత సదస్సు





చీరాల, మేజర్‌న్యూస్: వృత్తి కోల్పోయిన చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం భూమి పరిహారం ఇవ్వటంతో పాటు కుటుంబానికి నెలకి ఇచ్చే రూ.5 వేలు పింఛను సరిపోదు కావున దానిని వెంటనే పెంచాలని ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త, ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. చీరాల పేరాల టలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో ప్రజా బంధు ప్రగడ కోటయ్య ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చేనేత సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ వృత్తుల ద్వారా పెద్దరికం తెచ్చినా యాజమాన్య కులాలు మాత్రం లాభాలను మాత్రమే పొందే పరిస్థితి నెలకొన్నదని ఆయన విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి చెందినంత మాత్రాన సిరిసిల్ల చేనేతల పరిస్థితి మారలేదని, అదేవిధంగా అమరావతి ఎదిగితే చీరాల, మంగళగిరి చేనేతలకు లాభం ఏమీ రాదని ఆయన అన్నారు. అమరావతిలో ఎకరం భూమి ఇచ్చిన వారికి 1250 గజాలు దాదాపు రూ.12.5 కోట్ల విలువైన లాభం లభిస్తుంటే, మంగళగిరి వంటి ప్రాంతాల్లో చేనేతలకి మాత్రం ఏ ప్రయోజనం లేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపుతో ఏడుమండలాల్లోని గ్రామాల ఆదివాసీలు కోల్పోతున్న భూములపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతులకు భూమికి భూమి ఇస్తున్నారు కానీ ఆదివాసీలు, చేనేతలు కోల్పోతే ఎవరు పట్టించుకుంటున్నారని ప్రశ్నించారు. చేనేతల పునరావాసం కోసం 100శాతం–200 ఎకరాల ప్రత్యేక ఎకానమిక్ జోన్ (సెజ్) ఏర్పాటు చేసి, ప్రతి మగ్గం ఉన్న కుటుంబానికి 100 నుంచి 150 గజాలు భూమి కేటాయించాలని డాక్టర్ పూర్ణచంద్రరావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్సీలు ఇద్దరు కలిసి ఈ డిమాండ్‌ను ప్రభుత్వానికి బలంగా తీసుకెళ్లాలి అని వారు పిలుపునిచ్చారు. ఈ హైకోర్టు న్యాయవాది, రాష్ట్ర చేనేత నాయకుడు వై. కోటేశ్వరరావు (వైకే), ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు దామర్ల శ్రీకృష్ణ, కన్వీనర్ జంజనం శ్రీనివాసరావు, కార్యదర్శి చందూరు వాసు, డాక్టర్ హైమా సుబ్బారావు, వేమేశ్వరి, శీలం వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో టాప్ 5లో సీఎం చంద్రబాబు




పామూరు, మేజర్‌న్యూస్: భారత రాజకీయాల్లో మరోసారి తన అద్భుతమైన నాయకత్వం చాటిచెప్పుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దేశంలోని అత్యంత పవర్‌ఫుల్ లీడర్ల జాబితాలో టాప్–5లో నిలిచారని జాతీయ ప్రతిష్ఠాత్మక మీడియా ప్రకటించిందని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా దారపనేని చంద్రశేఖర్ సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ అభివృద్ధి, దూరదృష్టి, ప్రపంచ స్థాయి పాలనకు ప్రతీకగా ఉన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రభావాన్ని ఈ ర్యాంకింగ్ భారత్‌కు మరోసారి గుర్తు చేసిందన్నారు. ప్రపంచాన్ని మార్చగల శక్తి ఉన్న నాయకుడు చంద్రబాబు దేశం మొత్తం గుర్తించిన నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌కు వరం అన్నారు. జాతీయ మీడియా ఇచ్చిన ర్యాంకింగ్ ప్రతి తెలుగువాడి గుండె గర్వంతో పొంగేలా చేసింది అని అన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి, భవిష్యత్తు, అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చే నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మళ్లీ బలమైన రాజకీయ శక్తిగా దేశం మొత్తం గుర్తించడం చరిత్రాత్మకం అని కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు.



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింప చేశారు. దేవాలయం దేవాలయం ప్రాంగణమంతా వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప జేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరింపజేస్తుంటాడు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు 75 వేల రూపాయలతో వాటర్ ట్యాంక్‌ను హరీష్ ఏర్పాటు చేశారు.



## ఎమ్మెల్యే నరేంద్రకుమార్ కుమార్తె వేడుకలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: పొన్నూరులోని పరంధయ్య కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర – జ్యోతి కుమార్తె నిశ్చయ తాంబూల వేడుకలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలను దర్శి టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ – లలిత్ సాగర్ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల ఆర్య మరాఠా సెక్రటరీగా కదం పవన్



కంభం, మేజర్‌న్యూస్: మం డల ఆర్య మరాఠా సెక్రటరీగా కంభం పట్టణ గ్రామ పంచాయతీ 3వ వార్డ్ మెంబర్ కదం స్వర్ణలతా భాయ్ కుమారుడు ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ కదం పవన్‌ను కంభం మండల ఆర్య మరాఠా సెక్రటరీగా నియమి స్తున్నట్టు సంఘం అధ్యక్షులు బాండిగా మురహరి రావు ప్రకటించారు. ఆర్య మరాఠా సెక్రెటరీగా నియమితులైన కదం పవన్ మరాఠా సంఘానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల అభ్యున్నతికే రైతన్న మీ కోసం



యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు, మేజర్ న్యూస్: పుల్లలచెరువు మండలం మర్రివేముల గ్రామంలో ఆదివారం "రైతన్న మీ కోసం" కార్యక్రమం విశేష స్పందన మధ్య జరిగింది. మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యర్రగొండ పాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక అతిథిగా పాల్గొని రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చెప్పారు. పంటపా లాల్లో నీటి భద్రతను పెంపొందించేందుకు చెక్‌డ్యామ్‌లు, సాగునీటి కాల్వలు, నిల్వ కుంటలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. డిమాండ్ ఆధారిత పంటలకు ప్రోత్సాహం, అగ్రిటెక్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల విస్తరించి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యమని వివరించారు. అన్నదాత సుఖీభవ, మద్దతు ధర, పీఎం కిసాన్ వంటి పథకాలు రైతుల చేతికి నేరుగా చేరేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పరచినట్లు పేర్కొన్నారు. సకాలంలో నిధుల జమ, సాగు సమయంలో అవసరమైన మద్దతు ధర రైతు నమ్మకాన్ని పెంపొందిస్తోందని అన్నారు.ఉపాధి హామీ పథకం ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ రైతు పొలానికి నీటి కుంటలు, డ్రిప్, స్ప్రేయర్లను సబ్సిడీతో అందించడం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో తిరుగుతూ రైతుల సమస్యలను నేరుగా వింటూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులతో మాట్లాడిన ఎరిక్షన్ బాబు వారి అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై నోట్స్ తీసుకుని వాటిని మండల్ స్థాయిలో పరిశీలించి అధికారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. మర్రివేముల గ్రామంలో జరిగిన ఈ సమావేశం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రభుత్వ పథకాలు తమ గ్రామానికి చేరుకురావడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ పాదసేవ అని, ప్రతి అడుగూ రైతు అభ్యున్నతికే అంకితం చేయబడుతుందని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల నాయకులు శనగ నారాయణ రెడ్డి, పయ్యావుల ప్రసాద్, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య,గజ్జెల్లి భాస్కరరావు, మేడికొండ లక్ష్మణరావు, ఎంపీటీసీ రాధాకృష్ణ, ఎంపీటీసీ వెంగయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కేసనపల్లి బక్కయ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థుల మనోవికాసానికి విహారయాత్రలు

ఎమ్మెల్యే సొంత నిధులతో 4 బస్సులలో భైరవకోనకు విహారయాత్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో ఉత్సాహం, విజ్ఞానం, కొత్త దృక్పథం పెంపొందించేందుకు విహారయాత్రలు ఎంతో ఉపయోగకరమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మావతి పేర్కొన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం ప్రోత్సహించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల అభ్యాసానికి తోడు ప్రాక్టికల్ నోలెడ్జ్, కొత్త అనుభవాలు అందించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే ఈ యాత్రలకు ముందుకొచ్చారని ఆమె వివరించారు.ఆదివారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థినులు మరియు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ విద్యార్థినులు కలిపి మొత్తం నాలుగు ప్రత్యేక బస్సులలో భైరవకోనకు తరలివెళ్లారు. యాత్ర మొత్తం విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు.భైరవకోన సందర్శన సందర్భంగా విద్యార్థినుల్లో అపారమైన ఉత్సాహం కనిపించిందని, అక్కడి ప్రకృతి అందాలు, చారిత్రక ప్రదేశాల పరిచయం విద్యార్థుల విజ్ఞానానికి ఎంతో దోహదం చేసేలా ఉందని అన్నారు .ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సొంత నిధులతో ఈ విహారయాత్రను ఏర్పాటు చేయడం పట్ల ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి, విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణనగర్ ఏర్పాటుకై సంఘ నాయకుల సమావేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సహకారంతో త్వరలో విశ్వబ్రాహ్మణకాలనీ ఏర్పాటుచేయనున్నట్లు విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపం కమిటీ సభ్యులు తెలిపారు ఆదివారం విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో పోథకమూరి బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన సంఘ నాయకుల సమావేశంలో పోథకమూరి బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 200 మంది కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఏర్పాటుకు అందరి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు అందరూ కలిసి ఒక త్రాటిపైకి వచ్చి అందరూ కలిసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకి వినతి పత్రం అందజేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సంఘ పెద్దలు ఆలూరి రామ బ్రహ్మాచారి, కళ్యాణ మండపం అధ్యక్షులు సోడా శ్రీనివాస్ కోశాధికారి, మంచా బాబు, టౌన్ అధ్యక్షులు మానేపల్లి గోవిందా చారి, దక్షిణామూర్తి, ప్రముఖ సిద్ధాంతి గోనుగుంట మోహనకృష్ణ, సుధాకర్, శివ బ్రహ్మాచారి, చోడ కోటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళామిత్రమండలి 19వ వార్షికోత్సవ వేడుకలు

– జేడీ లక్ష్మీనారాయణకు 'జీవన సాఫల్య' పురస్కారం ప్రదానం –



ఒంగోలు, మేజర్‌న్యూస్: కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ 19వ వార్షికోత్సవ వేడుకలు, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఆదివారం ఉదయం (నవంబర్ 30) ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాక్షేత్రం నందు ఘనంగా నిర్వహించారు. సభకు సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించగా అవార్డ్స్ కమిటీ ఛైర్ పర్సన్ తేళ్ళ అరుణ నిర్వహణలో ముందుగా తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, అనంతరం స్వర్గీయ మండలి వెంకటకృష్ణారావు, నూనె వెంకాయమ్మ– వెంకటరత్నం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పిదప సంస్థ ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి కళామిత్ర మండలి కార్యక్రమాల నివేదికను తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు హాజరై నిరంతరం తెలుగు భాష కోసం కృషి చేస్తున్న సంస్థ నిర్వాహకులను, మండలి వెంకట కృష్ణారావు పేరిట బుద్ధప్రసాద్ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ, వారి తండ్రి ప్రజలకు చేసిన నిరుపమాన సేవలను కొనియాడారు. అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ మాట్లాడారు. అనంతరం జేడీ లక్ష్మీనారాయణకు అతిథులందరి చేతుల మీదుగా నూనె వెంకాయమ్మ –వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని "ప్రదానం చేశారు. ఈ సభలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న, సాహితీ పోషకులు వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), శ్రీ సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ,కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు,జి.వి. పూర్ణచందు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ,ప్రముఖ సాహితీవేత్త ,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్,శ్రీ నారాయణ విద్యా సొసైటీ వ్యవస్థాపకులు కొల్లా నారాయణరావు తదితరులు మండలి వారు చేసిన సేవలను కీర్తించారు.

## విధులు సక్రమంగా నిర్వర్తించుకుంటే చర్యలు తప్పవు

చీమకుర్తి తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చీమకుర్తి మండలం నకు సైక్లోన్ వార్నింగ్ ఇవ్వడం జరిగింది, సైక్లోన్ విషయంలో జిల్లాకలెక్టర్ కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పడం జరిగిందని, వారి ఆదేశాల ప్రకారం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు గాని వారి హెడ్ క్వార్టర్స్ కెళ్ళి వెంటనే ఫోటోలు అక్కడ వున్నట్లు సైక్లోన్ గ్రూపులోఫోటోలు పెట్టమని ఆదేశించారు, గ్రామాలలో కోతకు వచ్చిన పంటలు అనగావరి ఇతర పంటలను ఈ సైక్లోన్ వెళ్లేదాకా ఎక్కడ కోతలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మీ మీద ఉన్నది గ్రామాల్లో పడిపోయే స్టేజిలో ఉన్న బిల్డింగులలో నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించి సురక్షితమైన భవనాల్లోకి వారిని చేర్పించాలి. అదేవిధంగా సైక్లోన్‌కి సంబంధించిన జాగ్రత్తలన్నీ తీసుకోవలసినదిగా మీకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది ఈ ఆదేశాలను మీలో ఎవరైనా పాటించని యెడల ప్రభుత్వం వారు తీసుకొని చర్యలకు మీరు బాధ్యులు అవుతారని చీమకుర్తి తహసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# చింతల గిరిజన హాస్టల్ తనిఖీ

రాత్రి బస చేసిన డిటిడబ్ల్యూఓ అధికారి వరలక్ష్మి





పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల మండలం చింతల గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎల్.వరలక్ష్మి శనివారం తనిఖీ చేశారు.హాస్టల్లో వంటగదిని విద్యార్థులు నిద్రించే గదులను విద్యార్థులు చదువుకునే గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పనితీరును ఉపాధ్యాయుల బోధన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రి హాస్టల్లో నిద్రించారు. విద్యార్థులకు పెట్టె భోజనాన్ని, వంటగది, సరుకుల నిల్వ, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం మెనూ ప్రకారం ప్రతి రోజు ఆహార పదార్థాలను పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి తల్లిదండ్రుల ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కల్పించే వసతుల్లో ఎలాంటి తేడా వచ్చిన సహించేది లేదంటూ స్పష్టం చేశారు. విద్యార్థుల రిజిస్టర్లను, ఉపాధ్యాయుల రిజిస్టార్లను పరిశీలించారు. చింతల ఆశ్రమ స్కూలు ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్‌ను అడిగి అన్ని విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎల్.వరలక్ష్మి మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేసి విద్యను బోధించాలని ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్, ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న భోజనమును పరిశీలించి బాగుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో ఆదివారం ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వారి ఆధ్వర్యంలో స్పందన విద్యాసంస్థల నందు మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు సుమారుగా 450 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. గుండె సంభవించిన వ్యాధులకు 2డి ఏకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షించి అవసరమైన 17 మందికి యాంజియోగ్రామ్ కొరకు హాస్పిటల్కు రెఫర్ చేశారు. ఈ ఉచిత క్యాంపు నందు డాక్టర్ రామేశ్వర రెడ్డి ప్రముఖ గుండె వైద్య నిపుణులు, డాక్టర్ ముకేశ్ రెడ్డి, ఎముకలు, కీళ్ల వైద్యుని నిపుణులు, డాక్టర్ నాగరాజు రెడ్డి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ కుషాల రెడ్డి క్యాన్సర్ వైద్య నిపుణులు డ్యూటీ మెడికల్ డాక్టర్స్, జనరల్ మేనేజర్ మాసుల్దార్, రెహమాన్, క్యాన్సర్ యూనిటెడ్ ఓబుళపతి, ఏరియా ఇన్చార్జ్ మధార్వాలి కంటి విభాగం అశోక్ తదితర మెడికల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో రాచర్ల మండలం నందు ఇలాంటి మెగా వైద్యశిబిరం నిర్వహించడం చాలా అరుదుగా జరుగు తుంటాయన్నారు. ఈసందర్భంగా ఉదయానందా హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## పిచ్చయ్యకి టిడిపి నాయకులు ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహ్మదాపురం పంచాయతీకి చెందిన నాలి పిచ్చయ్య ఆదివారం మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులర్పించిన హనుమంతునిపాడు మండలం టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టిబోయిన గంగరాజు, సంగు బాలరాజు, కొండాపురెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, చింతం వెంకటకొండయ్య, రాష్ట్ర టీడీపీ మహిళా నాయకురాలు శివకుమారి, హైస్కూల్ ఛైర్మన్, చింతం కొండయ్య, వెంకట రంగయ్య, మండల యూనిట్ ఇంచార్జ్ దేవిరెడ్డి రాజరామిరెడ్డి, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతిరెడ్డి, లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి కోటిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు బడ్జెట్ రిలీజ్ చేయాలి: నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చాప చుట్టిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్రఅధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాల యంలో నీలం నాగేంద్రరావు విలేకరులతో మాట్లాడారు. దళిత బహుజనుల ఐక్యతను విచ్ఛిన్నం చేయటమే కూటమి ప్రభుత్వ అజెండాగా కనిపిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఉన్న శ్రద్ధ కూటమి ప్రభుత్వానికి ఎస్సీల సంక్షేమంపై లేదన్నారు. ప్రమోషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న చంద్రబాబు అండ్ కో రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సి యువతకు ఉపాధి కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమపై చిత్తశుద్ధి ఉంటే, వెంటనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి, ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులు మురిగిపోకుండా 2026 మార్చి లోపు సబ్సిడీ రుణాల కోసం షార్ట్ టైం యాక్షన్ ప్లాన్ తీసుకొచ్చి, నిధులు ఖర్చు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

# అన్నదాతకు అండగా టిడిపి కూటమి

### వీరభద్రాపురంలో రైతన్న మీకోసం



పామూరు, మేజర్ న్యూస్: అన్నదాతకు అండగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి వీరభద్రాపురం బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్ అన్నారు. మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఆదివారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేసి పథకాలపై అవగాహన కల్పించారు.రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన నిధులు నేరుగా జమ కావటం నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతు రాజుగా మారేందుకు అనుసరించాల్సిన ఐదు సూత్రాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్ మాట్లాడుతూ రైతు కోసం చంద్రబాబు పెట్టిన ప్రతి పథకం జీవనాధారం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూనాటి వెంకటేశ్వర్లు, టిడిపి బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్,వీఆర్వో శివశంకర్, విఏఏ సుప్రజ, టిడిపి నేతలు మోహన్ రావు, పుల్లయ్య, నాగేశ్వరావు, చంద్రశేఖర్, వెంకటలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం పని అద్దయ్య?!

మొదటి పేజీ తరువాయి

పెడితే ఇంటి దొంగలే రిమ్స్‌ను దోచుకుంటున్నారు.

జీజీహెచ్‌కు రోజుకు వందల మంది వస్తుంటారు, పోతుంటారు. ప్రతీ రోజు వైద్యం కోసం రోగులు, వారి సహాయకులుగా బంధువులు నిత్యం ఉంటుంటారు. అంతేకాకుండా పక్కనే మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ఉంటారు. జీజీహెచ్, వైద్యశాల, నర్సింగ్ కళాశాలలకు సంబంధించి శానిటేషన్‌కు సంబంధించిన ప్రభుత్వం పిలిచిన టెండర్‌ను ఆల్ సర్వీసెస్ గ్లోబల్ అనే కంపెనీ దక్కించుకుంది. గతంలో ఈ సంస్థ పని తీరు బాగలేదని ప్రభుత్వం బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. ఏ1 సర్వీసెస్ గ్లోబల్ సంస్థగా ఉన్న పేరును ఆల్ సర్వీసెస్ గ్లోబల్ కంపెనీగా మార్చుకొని మళ్లీ జీజీహెచ్‌లో టెండర్లు వేసింది.

**పారిశుధ్య విభాగంలో భారీ స్కాం**

మూడు చోట్ల పని చేసేందుకు 289 మందిని పారిశుధ్య కార్మికులు విధుల్లో పెట్టాలి. కాని ఆ కంపెనీ మాత్రం 212 మందిని మాత్రమే విధుల్లో పని చేయిస్తున్నారు. మిగిలిన 77 మందిని కేటాయించకుండా భారీ స్కాంకి పాల్పడ్డారు. అవుట్ సోర్సింగ్ క్రింద రూ 21 వేలు నెల జీతంతో పారిశుధ్య కార్మికుడ్ని విధుల్లోకి తీసుకుంటారు. జీజీహెచ్‌లో 289 మంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నట్లు జీజీహెచ్ అధికారిక లెక్కల్లో ఉంది. కాని విధుల్లో మాత్రం 212 మంది పారిశుధ్య కార్మికులు మాత్రమే ఉన్నారు. అంటే మిగిలిన 77 మంది కార్మికులు విధుల్లో లేనప్పటికీ ప్రతీ నెల జీతాలు డ్రా చేసుకుంటున్నారు.

**దాతల వీల్ చైర్లు, స్ట్రెక్చర్లలో చెత్త తరలింపు**

రోగుల సౌకర్యార్థం దాతలు జీజీహెచ్‌కు అందజేసిన వీల్ చైర్లు, స్ట్రెక్చర్లలో పారిశుధ్య కార్మికులు చెత్తా చెదారాన్ని తరలిస్తున్నారు. వైద్యశాల, కళాశాల, నర్సింగ్ కళాశాలలో రోజు వారి వస్తున్న చెత్తను రాత్రిళ్ళు వీల్ చైర్లపై పెట్టుకొని మున్సిపల్ ట్రాక్టర్ల వద్దకు చేరుస్తున్నారు. ఆసుపత్రిలో రోజువారి వచ్చే వ్యర్థ పదార్థాలు, వస్తువులను మున్సిపల్ డంపింగ్ యార్డ్‌కు తరలించకూడదు. ఎక్కడైనా దూరంగా వాటిని పలు పద్దతుల్లో వాటిని దగ్ధం చేయాలి, లేకుంటే వేరే విధంగా చేయాల్సి ఉంది. అందుకు విరుద్ధంగా వాటిని మున్సిపల్ యార్డుకు తరలింపు చేయడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా చేయడం వలన వారిపై క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవకాశం అయ్యే ఛాన్స్ ఉంది.

**పడకేసిన పారిశుధ్యం**

ప్రైవేట్ ఏజెన్సీ నిర్లక్ష్యంతో జీజీహెచ్‌లోని పారిశుధ్యం పడకేసింది. వైద్యశాలలో వార్డు, కళాశాలలో రూములతో పాటు ఆసుపత్రి ఆవరణ పరిసర ప్రాంతాలో అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. రూములను క్లీనింగ్ కూడా మారిచారు. క్లీనింగ్ సంబంధించిన రసాయనాలు కొనుగోలు చేయకుండా వాటర్‌తోనే గదులను శుభ్రం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన జీజీహెచ్ అధికారులు నెల వారి మాముళ్ళు మత్తులో ఉండటంతో జీజీహెచ్‌లో శానిటేషన్ మరి అధ్వానంగా మారింది.





**జీజీహెచ్‌లో ఇంటి దొంగలు**

జీజీహెచ్‌లో ఇంటి దొంగలు అడ్డంగా ప్రభుత్వ ధనాన్ని దోచేస్తున్నారు. ఎంతో బాధ్యతగా ఉండాల్సిన జీజీహెచ్ ఉన్నతాధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. తలా పిడికిడు పాపం అన్నట్లుపై స్థాయి అధికారులే అవినీతి సూత్రదారులుగా మారడంపై అందరూ ఆశ్చర్యాని గురి చేస్తుంది. రిమ్స్ ఏవోగా ఉన్న కె.అద్దెయ్య, సూపరింటెండెంట్ మాణిక్యాలరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్, ఆల్ సర్వీసెస్ గ్లోబల్ కంపెనీతో కుమ్మక్కైయ్యారు. నెల వారీ మాముళ్ళకు అలవాటు పడ్డారు. ప్రభుత్వ ఖజానానికి గండి కొడుతున్నారు.

**స్కామ్ ఎలా జరిగిందంటే...**

జీజీహెచ్‌లో పారిశుధ్య విభాగంలో విధుల్లో ఉన్న కార్మికులు కాకుండా మిగిలిన 77 మంది కార్మికులు విధుల్లోనే ఉన్నట్లు చూపిస్తూ స్కాంకు పాల్పడ్డారు. ఏవో అద్దెయ్య కనుసన్నల్లో వైద్య కళాశాలలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ చాందిని అనే ఉద్యోగిని అంతా కథ నడిపిస్తుంది. శానిటేషన్ సూపరివైజర్ సుబ్బారావు చేత ఈ అవినీతి కథను నడిపిస్తున్నారు. అదే విధంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ సిసి సందీప్‌రెడ్డి కూడా తన చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఎఫ్ఆర్ఎస్‌లను గోల్ మాల్ చేసి విధుల్లో లేని కార్మికులను విధుల్లో ఉన్నట్లు చూపిస్తు ఎఫ్ఆర్ఆర్ఎస్‌లు క్రియేట్ చేశారు. ప్రతీ నెల 77 మంది కార్మికులకు గాను ఒక్క కార్మికుని నెల వారీ జీతం రూ 21 వేలు లెక్కనా ప్రతీ నెల రూ 1,617,000 వేలు డ్రా చేస్తున్నారు. వచ్చిన అక్రమ డబ్బును జీజీహెచ్ సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, క్రింద స్థాయి అధికారులు తలా కొంచెం పంచుకుంటున్నారు.

**జీజీహెచ్ ఇంటి దొంగల ఆట కట్టేనా**

జీజీహెచ్‌పై అనేక ఫిర్యాదులు అందినప్పటికీ ఉన్నతాధికారుల తీరును మారలేదు. ఆర్ఎంవోగా ఉన్న మాధవీల శానిటేషన్‌లో జరుగుతున్న తంతును గమనించారు. అనేక సందర్భాల్లో ప్రైవేట్ ఏజెన్సీ ప్రతినిధులను హెచ్చరించారు. అదే క్రమంలో సూపరింటెండెంట్, ఏవో, వైద్య కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి కూడా తీసుకెళ్లి చర్చించి ఇది కరెక్ట్ కాదని చెప్పారు. కాని వారి తీరు మారలేదు. దీంతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. కలెక్టర్ ఆదేశాలతో కమిటీని వేశారు. ఎంక్వాయిరీ జరుగుతోంది. ఈ ఎంక్వాయిరీలో ఏం జరుగుతుందో, ఇంటి దొంగల గుట్టు బయటపడుతుందో లేదో చూడాలి మరి.

# దర్శి తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



దర్శి,మేజర్‌న్యూస్: ఎపి యన్‌జిఓ అసోసియేషన్ దర్శి తాలూకా యూనిట్ ఎన్నికల నామినషన్ల ప్రక్రియ ఆదివారం దర్శి యన్‌జిఓ హెూమ్‌లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, పొదిలి తాలూకా అధ్యక్షులు యల్.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ ఎన్నికలలో దర్శి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులుగా బిజెయస్ హెరాల్డ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్, పిహెచ్‌సి, దొనకొండ, సహాధ్యక్షులుగా వై.ప్రభుదాస్, సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి, ముండ్లమూరు, ఉపాధ్యక్షులగా పి.వేంకటేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్, యన్‌యస్‌పి డివిజన్, బివియస్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్, యన్‌యస్ఓ అండ్ యం డివిజన్,షేక్ గౌసియా, హెడ్ నర్స్, సిహెచ్‌సి, కె.లక్ష్మీదేవి, సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి చందలూరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరి కొందరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కామ్రేడ్ ఎల్.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా పొదిలి తాలూకా యూనిట్ కార్యదర్శి షేక్ సంథాని బాషా, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహధ్యక్షులు కామ్రేడ్ యం.వేంకటేశ్వర రావు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రస్తుత జిల్లా కోశాధికారి కె.శివ కుమార్, దర్శి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, బి.కృష్ణ కిషోర్, ఒంగోలు పట్టణ కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, అద్దంకి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, కార్యదర్శి జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూమిపై పెట్టుబడి లాభదాయకం: అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మేజర్‌న్యూస్: భూమి మీద పెట్టుబడి పెడితే అది రెట్టింపు అవుతుందని అందులో భాగంగా వారాహి టౌన్ షిప్ లో ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసుకుని మంచి లాభం పొందుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ తెలిపారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ చెరుకుపల్లి మండల అధ్యక్షులు తాత ఏడుకొండలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారాహి టౌన్ షిప్ ను ఆయన ప్రారంభించారు అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించి అనగాని మాట్లాడుతూ పట్టణానికి అతి చేరువలో అన్ని అనుమతులతో ఏర్పాటు చేసిన ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసే మంచి గృహాలను నిర్మించుకోవాలి అని తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉండవచ్చు అన్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి అనేది ఎల్లవేళలా ఒక సువర్ణావకాశమే. కానీ, మీ పెట్టుబడి అనేది సరైన రియల్ ఎస్టేట్ ఏజెంట్ల ద్వారా కానీ, నమ్మదగిన ప్రాపర్టీ డెవలపర్ల చేత మార్గనిర్దేశకం చేయబడినట్లయితే మీ





భూమి బంగారానికి ఏమాత్రం తీసిపోదు. భూమి పైన పెట్టుబడి అనేది మనలో చాలామందికి ఒక జీవితకాలపు ఆస్తి తక్కువ మొత్తంలో ఎక్కువ రాబడిని పొందాలి అంటే భూమి మీద పెట్టే పెట్టుబడికి మించినది మరెక్కడా ఉండబోదు అన్నారు. వారాహి టౌన్షిప్ చైర్మన్ తాత ఏడుకొండలు మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన ప్రతి వెంచర్ లో సామాన్య ప్రజలకు కూడా ఇంటి స్థలం కొనుక్కునే అవకాశం ఉంటుందన్నారు ప్రభుత్వ అన్ని అనుమతులతో తాము ఏర్పాటు చేసిన వెంచర్ వాస్తు రహదారులు మురుగనీటి పారుదల సౌకర్యం మంచినీటి సౌకర్యం విద్యుత్ సౌకర్యం అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామ న్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేయా లని కోరారు. పూర్తి వివరాలకు 9336222777,8008465911,9949313309,9885709107 నెంబర్లను సంప్రదించి స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, కేసన రామకృష్ణ, పంతాని సాయికుమార్, ధర్మతేజ, డొక్కు బుజ్జి, ల్యాబ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## ఏపిడబ్ల్యూజేఎస్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా యన్నం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన డాక్టర్ యన్నం సురేష్ ఎంపికయ్యారు. ఆదివారం చెరుకుపల్లి లిటిల్ ఆర్ట్స్ పబ్లిక్ స్కూలులో జరిగిన బాపట్ల జిల్లా ఏపీడబ్ల్యూజేఎస్ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం సమాఖ్య ఫౌండర్ చల్లగుండ్ల రామకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో బాపట్ల జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రంశెట్టి వేణుగోపాలరావు డాక్టర్ యన్నం సురేష్‌ను ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ప్రపోజ్ చేయగా సభ ఏ గ్రామంలో ఆమోదించింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన శక్తి వంచన లేకుండా సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎంపికైన సురేష్ ను పలువురు శాలువాలతో సత్కరించి అభినందించారు.




## విద్యార్థినులకు సత్కారం

గిద్దలూరు , మేజర్ న్యూస్: గిద్దలూరు నెల 23 వ తారీఖు ఒంగోలు లోనీ బోధిధర్మ మార్షల్ అకాడెమీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే కుంగ్ ఫూ పోటీలలో మెడల్స్ సాధించిన నక్షత్ర, దీపాలి ,మరియు రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీలో హోం మంత్రిగా అదరగొట్టిన రమ్యశ్రీని వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి సేవా సంస్థ ఘనంగా శాలువాతో సత్కరించి బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు హరికృష్ణ, ఆర్యన్ కోట క్రిష్ణ, ఆర్యన్, నాదెళ్ళ వంశీకృష్ణ,కరాటే మాస్టర్ బూత రాజు శ్రీనివాస్,డాన్స్ మాస్టర్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎల్. సగీర్,నూర్ అహమ్మద్, సుష్మిత,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్



కనిగిరి, మేజర్‌న్యూస్: దిత్వా తుఫాన్ కారణంగా అధికంగా వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్న తరుణంలో కనిగిరి పట్టణంలో ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టామని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాతావరణశాఖ వారి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశానుసారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సూచనలను అనుసరించి ప్రత్యేక సిబ్బందిని విధులలో కేటాయించామని పట్టణ ప్రజలు ఎటువంటి అత్యవసర పరిస్థితుల లోనైన పురపాలక సంఘ కార్యాలయము నందు మరియు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. దిత్వా తుఫాన్ ముందస్తు నివారణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు చేపట్టుటకు మునిసిపల్ సిబ్బంది నెంబర్లను సంప్రదించాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ 9700727807,హెల్త్ అసిస్టెంట్ 7893114370 పట్టణ ప్రజలు అత్యవసర సహాయక చర్యల కొరకు వినియోగించుకో వాలన్నారు. కనిగిరి పురప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప గృహాలను విడిచి బయటకు రాకూడదని కమీషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ధాన్యం అమ్మకాల విషయంలో సమస్యలు రాకూడదు

వేమూరు, మేజర్‌న్యూస్: ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఎటు వంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా ఆర్ ఎస్ కె సిబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవి సూచిం చారు. ఆదివారం మండలంలోని జంపనిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు మిల్లర్లకు మధ్య కొరవడుతున్న సమస్యలను కొందరు రైతులు జిసి కి వివరించారు. రైస్ మిల్లర్లు రైతులు ధాన్యం ఎప్పుడు తీసుకెళ్లిన టార్గెట్ పూర్తయింది అంటూ మీమాంస చేస్తున్నారని ఇందుమూలంగా రైతులు ఇబ్బందులకు కావాల్సి వస్తుందన్నారు,టార్గెట్ పూర్తయిన పక్షంలో రైతులు ధాన్యాన్ని వేరే మిల్లర్లకు తరలించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా రైస్ మిల్లర్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికా రులకు విజ్ఞప్తి చేశారు. ఆమెతోపాటు తహ సిల్దార్ సుశీల,ఎంపీడీవో రవికు మార్, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్,ఆర్ ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.



## వైకాపా కోటి సంతకాల సేకరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కందుకూరు నియోజ కవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనల మేరకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మండల వైస్సార్సీపీ ఆధ్వర్యంలో బద్దిపూడి గ్రామ పంచాయతీ నందు కోటి సంతకాల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు చేజర్ల సుబ్బరామి రెడ్డి, సుబ్బారెడ్డి, సుబ్బరామి రెడ్డి, యలమందా రెడ్డి, దశరథ రామి రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెన్షన్ కార్యక్రమంలో నాయకులు పాల్గొనాలి: ఎస్‌టిఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు మండలంలో జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీ ల గ్రామా పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు రాష్ట్ర మరియు జిల్లా పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు ప్రజలు అందరూ ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మరియమ్మకు నివాళులర్పించిన మాల జేఏసీ నాయకులు

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని హనుమ ంతాపురం పంచాయతీ లో ని నారా య పల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు పాపబత్తిని రవి బాబు గారి తల్లి మరియమ్మ 80 భర్త రోశయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించింది ఆమె మృతదేహానికి నివాళులర్పించిన ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు కనిగిరి జేఏసీ అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల సాక్షి విలేఖరి కొండు ప్రసాద్ శెట్టి దేవ సాయం పచ్చా విజయేందర్ నందికోలా రాజశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యలనాటి ప్రభుదాస్ పాపా బత్తిని దేవదానం పాపా బత్తిని ప్రభుదాసు శెట్టి మురళి బూరగా రమేష్ యలనాటి రాజారత్నం ఈదా అంకయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





## ప్రథమ బహుమతి అందజేసిన వెంకటేశ్వర్లు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని అరుంబాక గ్రామపంచాయతీలో భవానీపురం ఎదురు జయలక్ష్మి ప్లాట్స్ నందు శ్రీ పోలేరమ్మ, నెల్లిమ్మ,అంకమ్మ తల్లుల ఆశీస్సులతో రాష్ట్ర స్థాయి నాటుబండి పూటి ఎడ్ల పోటీల మూడు రోజులు నుండి జరుగుతున్నాయి. ఆదివారం ఈ ఆఖరి రోజు సీనియర్ జట్లకు పోటీ జరగగా ప్రథమ బహుమతి గెలిచిన ఎడ్ల జట్టుకు ఆరంబాక గ్రామ పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పీటా.వెంకటేశ్వర్లు ఆయన భార్య మంగమ్మ జ్ఞాపకార్థం గెలుపొందిన ఎడ్ల జతకు 30 116 రూపాయలు ప్రథమ బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో పి మోహన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణలో అన్నా, జంకె




మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా, ఆ ఉత్తర్వులను వెను వెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సం తకాల కార్యక్రమం భాగంగా ప్రజా ఉద్యమంలో కోటి సంతకాల మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు. 12వ బ్లాక్ ఇంచార్జ్, షేక్ మహమ్మద్ ఉస్మాన్, అధ్యక్షులు గంట శ్రీనివాస్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు షైక్ సలీమ్, బాలా మురలీకృష్ణ. అంజమ్మ శ్రీనివాస్, గోల మారి శ్రీనివాసరెడ్డి, సత్యం రెడ్డి, బాపన్ రెడ్డి, చెంచిరెడ్డి, గాయం శ్రీనివాస్ రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి, పిఎల్‌పి యాదవ్ , సిరజ్, కరీముల్లా, చాట కొండ చంద్ర, నాగరాజు, షాంశీర్ అలీ బేగ్, గౌస్ మొహద్దిన్, డాక్టర్ మక్బూల్ బాషా. వార్డెన్ నజీర్ సార్.బద్రీనాథ్, పత్తి రవిచంద్ర. ముక్తారెడ్డి, బాలకృష్ణ, వనజాక్షి సయ్యద్ గఫూర్, మహబూబ్ బాషా, నాగార్జునరెడ్డి, సీఎం ఖాసిం, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వార్డు అధ్య క్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నగంజాంలో పునరావాస కేంద్రాల ఏర్పాటు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమ త్తంగా ఉండాలని పర్చూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న సూచించారు. ఆదివారం చిన్నగంజాం మండలంలోని సముద్రతీరం ప్రాంతాలు, అలాగే మండలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్శనలో ఎమ్మార్వో ప్రభాకరరావు, ఎంపీడీవో ధనలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఇచ్చిన హామీలతో పాటు చెప్పని హామీలు కూడా 17 నెలల్లోనే అమలు చేశాం



రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పెట్టుబడులు, పరిశ్రమలు ఎలా వస్తాయి

భోగాపురంలో ఎయిర్‌పోర్టు ఎందుకని నాడు జగన్ మాట్లాడిన మాటల్ని బొత్స మర్చిపోయారా

భూములివ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్‌పోర్టుకు జగన్ చేసిందేమీ లేదు

వైసీపీ నేతలు అబద్ధాలని ప్రజలు ఛీత్కరించుకుంటున్నా తీరు మారడం లేదు: మంత్రి డాక్టర్ స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రజలకిచ్చిన హామీలతో పాటు చెప్పని హామీలు కూడా 17 నెలల్లోనే అమలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు కట్టబెడుతున్నారని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడడం హాస్యాస్పదం. జగన్ లా భూ దోపిడీకి పాల్పడడం లేదు, పరిశ్రమలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం తప్పా? రాయితీలు ఇస్తేనే కదా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి లభించేది. భోగాపురం ఎయిర్‌పోర్టు వైసిపి ఘనత అని బొత్స అనడం హాస్యాస్పదం, విశాఖకు 40 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్ పోర్ట్ ఎందుకని నాడు జగన్ భోగాపురం ఎయిర్‌పోర్టు వ్యతిరేకించింది బొత్స మర్చిపోయారా? భూములు ఇవ్వొద్దని రైతుల్ని రెచ్చగొట్టడం తప్ప భోగాపురం ఎయిర్‌పోర్టుకు జగన్ చేసిందేమీ లేదు. రైతు భరోసా ఏడాదికి రూ.12,500 ఇస్తానని చెప్పి కేవలం రూ.7500 ఇచ్చి రైతులను వంచించింది జగన్ కాదా? ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. గత 5 ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్నదాతల బాధలు వర్ణనాతీతం, నేడు కూటమి పాలనలో రైతుకు విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో అండగా ఉంటున్నాం. జగన్ లా ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి మేం ప్రజలను మోసం చేయలేదు, రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడించారు.

# ముంపు గ్రామాల ప్రజలను సురక్షితంగా తరలించాలి

## అద్దంకి, కొరిశపాడు మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అద్దంకి, మేజర్‌న్యూస్: దిత్వా తుపాను హెచ్చరిక నేపథ్యంలో భారీ వర్షాలకు ముంపునకు గురయ్యే గ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి మండలం, కొరిశపాడు మండలాలలో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల రెవిన్యూ గ్రామం పరిధిలోని తిమ్మనపాలెం గ్రామ చెరువును ఆయన పరిశీలించారు. 95శాతం నిండుగా చెరువు ఉండడంతో భారీ వర్షాలకు చెరువు కట్ట తెగకుండా ముందస్తుగా బలోపేతం చేయాలన్నారు. చెరువు లోపలకు నీటి ప్రవాహం వచ్చే మార్గంలో పూడికితీత యుద్ధ ప్రాతిపదికను తొలగించాలన్నారు. వర్షాలకు చెరువు నిండితే వెలుపలకు వెళ్లే మార్గం సరి చేయాలన్నారు. జాతీయ రహదారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపు ప్రాంతమైన అద్దంకి మండలం దేనువకొండ గ్రామాన్ని కలెక్టర్ పరిశీలించారు. అద్దంకి పట్టణంలోని గాజులపాలెం సచివాలయాన్ని తనిఖీ చేశారు. విపత్తు నిర్వహణ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పంట కాలువలో పూడికతీత, గుర్రపు డెక్క తొలగించడానికి జెసిబి యంత్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జనరేటర్లు, చెట్లు తొలగించడానికి తదితరమైన యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. అధిక వర్షపాతం నమోదైతే దేనువకొండ గ్రామంలో కొన్ని గృహాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వారిని యుద్ధ ప్రాతిపదికన తరలించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే దేనువకొండలో గుర్తించిన ప్రాథమిక పాఠశాల పునరావాస కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పునరావాస కేంద్రంలో వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే విద్యుత్ దీపాలు, నీటి వసతి తదితరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతాలపై ఆరా తీశారు. ఏయే ప్రాంతాలలో వరద నీరు వస్తుందని అంశాలపై సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిస్తే చిలకలేరు, దోర్నపువాగులు పొంగి పొర్లిపారే అవకాశం ఉందని, ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. చెరువుకొమ్మపాలెం చప్టా వద్ద వర్షపు నీరు అధికంగా వచ్చే అవకాశం ఉందని, సమీప ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అద్దంకి పట్టణంలో నీరు నిలిచే కాలనీలలో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వీఆర్వోలు, వీఆర్ఏలను ఆయా చెరువులు, కాల్వల చప్టాలు, గట్ల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. చెరువు కట్టలు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, సమీపంలోని ప్రజలను చైతన్యపరిచడం, అప్రమత్తంగా ఉంచాలని ఆయన సూచించారు.





అనంతరం ముంపునకు గురయ్యే బాధిత కుటుంబాలకు పునరావాస కాలనీలో నివాస స్థలాలు ఇవ్వాలి, మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. ఆయన వెంట చీరాల ఆర్డిఓ టి చంద్రశేఖర్, మునిసిపల్ కమిషనర్ రవీంద్ర, తహసిల్దార్ చరణ్, ఎంపీడీవో వరుధిని, డిప్యూటీ డిఇఓ గంగాధర్, ఎంఈఓ 2 కెవి శ్రీనివాసరావు, ఏవో వెంకటకృష్ణ, జల వనరుల శాఖ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.







# నేడు సుబ్బరామన్న వర్ధంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఒంగోలు పివీఆర్ మైదానంలో సభా స్థలి, వంటా వార్పునుపరిశీలించిన ఎంపి మాగుంట -

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాలకు ఒంగోలులో సర్వం సిద్ధం అయ్యింది. నగరంలోని పివీఆర్ బాలుర మైదానంలో వర్ధంతి సభ, అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరగనుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి, యువ నాయకులు మాగుంట నిఖిల్ రెడ్డిలు సభా ఏర్పాట్లు, వంటా వార్పును పరిశీలించారు. మాగుంట వెంట ఒంగోలు టౌన్ డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, నగర కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు మాగుంట అభిమానులు ఉన్నారు.

# జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** సముద్రంలోనికి వెళ్ళనీయరాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా సూక్ష్మ దృష్టితో పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సీఎం, సిఎస్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జనజీవనానికి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా సమస్య వస్తే తక్షణమే స్పందించాలన్నారు. సాగునీటి కాల్వలలను పరిశీలించుకోవాలన్నారు. భారీ వర్షాలకు అధిక నీరు ప్రవాహంతో కల్వర్టులు, చెరువులు, కాల్వల గట్లు తెగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తుపాను ప్రభావం బాపట్ల జిల్లాపై కొంతమేర చూపనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. అద్దంకి, చిన్నగంజాం మండలాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, హైఅలర్ట్ వచ్చిందన్నారు. ఆ మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రికి వివరించారు. తుపానుతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైందని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థంగా నడుస్తున్నాయని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట చెప్పారు. బాపట్ల జిల్లాలో 167 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటికే 488 మంది రైతులకు స్లాట్ లు ఇచ్చామన్నారు. ప్రస్తుతం 58 కేంద్రాలలో 2,922 మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించామన్నారు. 598 వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే మూడు వేల టార్పాలిన్ పట్టలు రైతు సేవా కేంద్రాలకు చేరాయని, మరో 1,100 టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామని, సోమవారం ఆయా ప్రాంతాలకు చేరుతాయన్నారు. 28 మిల్లులు బ్యాంకు పూచికత ఇవ్వగా ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతుందన్నారు. 1.50 లక్షల గోనె సంచులు రైతు సేవా కేంద్రాలలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దిత్వా తుపాన్ ఎఫెక్ట్‌తో అల్లకొల్లాలంగా సముద్రతీరాలు

చీరాల, మేజర్‌న్యూస్: శ్రీలంక తీరాన్ని ఆనుకొని నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన దిత్వా తుఫాను ప్రభావం ప్ర ప్రభావం చూపనుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా గల సముద్ర తీరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాలతో ఆదివారం అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఆదివారం నుండి డిసెంబర్ 2 మంగళవారం వరకు ముసి వేస్తున్నట్లు ఆర్డీఓ చంద్ర శేఖర్ నాయుడు తెలిపారు. చీరాల మండలం వాడ రేవు, వేటపాలెం మండలం రామాపురం, కటారివారి పాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం సముద్రతీరంలో ఆదివారఉవ్వేత్తున అలలు ఎగసిపడుతున్నాయి. వాడరేవు సము ద్రతీరం కొన్ని అడుగులు ముందుకు చొచ్చుకు వచ్చింది. ఆదివారం సెలవు రోజు కావడం తో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్రల నుండి చీరాల బీచ్‌లకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వాహనాలలో తరలివచ్చారు. సముద్ర తీరాలకు వెళ్లే మార్గాలలో పోలీసులు భారీ కేడ్లు ఏర్పాటు చేసి తీరంలోకి పర్యాటలకు స్నానాలకు అనుమతిం చకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. తుఫాను తగ్గే వరకు ఆంక్షలు కొనసాగుతాయని ఆర్డీవో తెలిపారు.

# మెప్మాలో అవినీతి దొంగల భరతం పడతాం

**మొదటి పేజీ తరువాయి** విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి కమిటీని వేయించినట్లు తెలిపారు. అదే విధంగా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లాను, వారు కూడా ప్రత్యేక కమిటీని వేసి విచారణ చేయిస్తున్నట్లు తెలిపారు. నేను కూడా అంతర్గతంగా విచారణ చేయిస్తునట్లు పేర్కొన్నారు. 10 రోజుల్లో విచారణ పూర్తి అవుతోంది, త్వరలోనే అసలు దోషులను బయటకు లాగుతామని మరో సారి స్పష్టం చేశారు. అధికారులు ఉంటే సస్పెండ్ చేస్తాం, పార్టీ వాళ్ళు ఉంటే అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో మెప్మాలో జరిగిన అవినీతి, ప్రస్తుత జరిగిన అవినీతిని పూర్తి స్థాయిలో విచారణ జరగుతోందని తెలిపారు.

# దిత్వా తుపాన్ ఎఫెక్ట్‌తో అల్లకొల్లాలంగా సముద్రతీరాలు






చీరాల, మేజర్‌న్యూస్: శ్రీలంక తీరాన్ని ఆను కొని నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన దిత్వా తుఫాను ప్రభావం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనుందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా గల సముద్ర తీరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాలతో ఆదివారం అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఆదివారం నుండి డిసెంబర్ 2 వ తేది మంగళవారం వరకు మూసి వేస్తున్నట్లు ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. చీరాల మండలం వాడరేవు, వేటపాలెం మండలం రామాపురం, కటారివారి పాలెం, పొట్టి సుబ్బయ్య పాలెం సముద్రతీరంలో ఆదివారఉవ్వేత్తున అలలు ఎగసిపడుతున్నాయి. వాడరేవు సము ద్రతీరం కొన్ని అడుగులు ముందుకు చొచ్చుకు వచ్చింది. ఆదివారం సెలవు రోజు కావడం తో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్రల నుండి చీరాల బీచ్ లకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వాహనాలలో తరలివచ్చారు. సముద్ర తీరాలకు వెళ్లే మార్గాలలో పోలీసులు భారీ కేడ్లు ఏర్పాటు చేసి తీరంలోకి పర్యాటలకు స్నానాలకు అనుమతిం చకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈపురుపాలెం ఎస్సై చంద్రశేఖర్ ,చీరాల రూరల్ ఎస్సై అలేఖ్య వాడరేవు సముద్రతీరం వద్ద సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహిస్తూ తీరంలో స్నానాలకు ఎవరిని వెళ్ళనీయకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు



## గుడ్ వాటర్ ఛానల్ కాల్వ అభివృద్ధి చేయాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం సాగు నీటి కాల్వ అభివృద్ధి చేయాలని కోరుతూ నిజాంపట్నం జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో రైతులు ఆదివారం రేపల్లెలోని టిడిపి నేత అనగాని శివప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పిట్టల వారిపాలెం నుండి నిజాంపట్నం వరకు ఉన్న కాలువ 15 ఏళ్లుగా పూర్తిగా పూడికతో నిండిపోవడం వల్ల కాల్వ నుండి వచ్చే నీరు చివరి భూములకు అందకుండా అవరోధం ఏర్పడుతుందన్నారు. నిజాంపట్నం పంచాయతీ పసుమర్తి వారిపాలెం లాకులు వద్ద జల్లెడి ఏర్పాటు చేసి కాల్వలోకి తుక్కు రాకుండా చూడాలని లాకు హెడ్ నుంచి నెంబర్ -1 డ్రైన్ వరకు ఇరుపక్కల గోడలు లేక నీరు పొర్లిపోతుండడంతో గోడలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్లు, మొక్కలు తొలగించి కాల్వను శుభ్రపరచాలని నెంబర్ -2 డ్రైన్ వద్ద పగిలిన గోడలను తొలగించి కొత్త కోడలు నిర్మించాలని కోరారు. మురుగు కాల్వపై ఉన్న పాత బావులను తొలగించి పెద్ద తూములు ఏర్పాటు చేయటం తో పాటు గుంతలు రిపేర్ చేసి కాల్వను పునర్దించాలని వారు కోరారు. స్పందించిన ఆయన సమస్యను మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రైతులు వెంట కృష్ణ, పశ్చిమ, డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు, టిడిపి నాయకుడు కేసన రామకృష్ణ, నీటి సంఘం డీ సీ చైర్మన్ మునాఫ్,డీ సీ వైస్ చైర్మన్ నక్కల పౌల్ రాజు, ఏపీ సి ఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్, రైతులు ఉన్నారు.




## 27వ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

బాపట్ల, మేజర్‌న్యూస్: యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రోజున నిర్వహించిన 27వ ఉచిత మెగా వైద్య శిబిరంకు ప్రజల నుంచి విశేష స్పందన లభించినట్లు యజ్ఞహాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వైద్య శిబిరం పిన్ని పోయినవారపాలెం, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజల కోసం ఏర్పాటు చేయగా, 300 మందికి పైగా రోగు లు హాజరై వివిధ విభాగాలకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న రోగు లకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచన మేరకు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు నిర్వా హకులు తెలిపారు. అలాగే ప్రజలకు ఆరోగ్యంపై అవగా హన కల్పించడంతో పాటు ప్రభుత్వంలోని ఆరోగ్య భీమా పథకాల వివరాలను కూడా తెలియజేశామని చెప్పారు. ఈ వైద్య శిబిరంలోడా. యజ్ఞ శ్రీకాంత్ ,డా. మాధవి బెల్లం కొండ,డా. టి. శ్రీనివాస కుమార్ వైద్య సేవలు అందించి ప్రజలకు చికిత్సలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం నిర్వహిస్తామని యజ్ఞ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది.



## మరియమ్మకి ఎస్టీఆర్ ఘన నివాళి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హనుమంతాపురం పంచాయతీలో నారాయపల్లి గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పాపాబత్తిని రవిబాబు తల్లి పాపబత్తిని మరియమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించింది. ఆమె మృతదేహానికి మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు సాని టకొమ్ము తిరుపతి రెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల యూనిట్ ఇంచార్జ్ దేవిరెడ్డి రాజరామిరెడ్డి, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతిరెడ్డి, లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి కోటిరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరిపాలు, కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా కుంకలమర్రు హరిజనవాడ స్మశానం





కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మం డలం కుంకలమర్రు గ్రామంలోని హరిజనవాడ స్మశాన వాటిక చెత్తచేదారంతో అధ్వానంగా మారిందని క్రైస్తవులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుంకులమర్రు హరిజనవాడలో గల ఈ స్మశాన వాటిక సుమారు మూడు ఎకరాలలో ఉంటుంది. అయితే ఈ స్మశానవాటికకు వెళ్లే మార్గంలో ఎక్కడి ఎక్కడి నుండో తెచ్చిన చెత్తను పోస్తుండంతో డంపింగ్ యార్డ్ ను తలపిస్తుం దని,చిన్నపాటి వర్షానికి సైతం స్మశాన వాటిక రహదారిలో వాన నీరు నిలిచి మొత్తం బురదమాయంగా మారుతుందని భౌతిక కాయా న్ని స్మశాన వాటికకు తీసుకువచ్చే క్రమంలో మృతిని కుటుంబ సభ్యులు బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని స్థానిక క్రైస్తవులు తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే చెత్త ను తొలగించి,స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో వర్షం నీరు నిల్వకుండా రహదారి మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుకుంటూన్నారు. స్మశాన వాటిక మార్గంలో విధ్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి లైట్లు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరుకుంటున్నారు.

## పెంచలయ్య హత్యను ఖండించిన సిఐటియు



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: నెల్లూరులో మాదకద్రవ్యాలకు వ్యతిరే కంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్య పరుస్తున్న యువ కళాకారుడు పెంచలయ్య పై కత్తులతో వెంటాడి దారుణంగా హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో పెంచలయ్య హత్యను ఖండిస్తూ ఆయన చిత్రపటంతో బాపట్ల పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు. ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలతో కలిసి వస్తున్న ఆయనపై నడిరోడ్డు మీద కత్తులతో వెంటాడు కిరాతకంగా హత్య చేయడానికి పిరికిపందచర్యగా అభివర్ణించారు. ఒక పథకం ప్రకారం గంజాయి ముఠా చేసిన ఈ దాడిలో ప్రజానాట్యమండలి కళాకారుడు డివైఎఫ్ఐ మాజీ నేత సిపిఎం కార్యకర్త కె పెంచలయ్య అక్కడకక్కడే ప్రాణాలు కోల్పోయాడు ఈ అమానుష దాడిని సిఐటియు బాపట్ల జిల్లా కమిటీ ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించింది. హత్యకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలో ఇటీవల కాలంలో విత్తలవిడిగా పెరిగిపోయిన గంజాయి సంస్కృ తికి వ్యతిరేకంగా ఆయన ప్రజలను యువతను చైతన్య పరచడానికి అనేక కళారూపాలను రూపొందించి ప్రదర్శించారు కార్యక్రమంలో సిఐటియు ప్రాపర్టీ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మంజుధర్ వసంతరావు కొండయ్య సిహెచ్ మనిలాల్ లక్ష్మణరావు సుధాకర్ ఝాన్సీ ఆశ వర్కర్లు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: తుఫాను హెచ్చరికల నేపథ్యం లో తీర ప్రాంత ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని రేపల్లె సబ్ డివిజన్ డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. తుఫాను ప్రభావాన్ని సమర్ధవం తంగా ఎదుర్కొనేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు రేపల్లె నగరం నిజాంపట్నం మండలాలపై తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. మిగిలిన ప్రాంతాలపై కూడా తుఫాను ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. దాని కి అనుగుణంగా పోలీస్ యంత్రా ంగం సిద్ధంగా ఉండాల న్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల న్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వ యం చేసుకుంటూ ఎటువంటి పరిస్థి తులు ఎదురైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేం దుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మత్స్య కారులు సముద్రంలో వేటకు వెళ్ళొద్దని సూచిం చారు. పోలీస్ సూచనలు పాటించాలని తెలిపారు.



## ఘనంగా స్రాధన మండలి వార్షికోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మం డల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండల బ్రహ్మ విద్యాశ్రమము 51వ వార్షికోత్సవ వేడుకలు ఆది వారం ఘనంగా ప్రారంభమైనట్లు సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం అధ్యక్షురాలు బూర్లే అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు జ్యోతి ప్రజ్వలన నిర్వహించామన్నారు. అనంతరం పాదుకలకు అభిషేకం జరిగిందని ఆమె తెలిపారు. గం 10 లకు జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మకు అష్టోత్తర శతనామాలతో పూజలు నిర్వహించా మన్నారు. అనంతరం 1 నుండి తొమ్మిది అధ్యాయాలు భగవద్గీత పారా యణం నిర్వహించారని ఆమె తెలిపారు. అనంతరం సత్సంగం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పులికొండ మల్లికార్జున రావు,పులికొండ అక్కేశ్వర ప్రసాద్ లు ప్రసాదాన్ని ఆశ్రమానికి అందించారు. వార్షికోత్సవం రెండవ రోజు సోమవారం ఆశ్రమంలో గీతా కర్పూరం జరుగుతుందని అరుణ కుమారి తెలిపారు. కార్యక్రమంలో పులికొండ సీతారత్నం, దేవసేన అండా లు,కోట యశోదా దేవి,హేమలత, రాజరాజేశ్వరి,స్వరూప రాణి, గృహలక్ష్మి, జ్యోతి శశికళ శ్రీహరి,జవ్వాది హేమ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కాలువలోకి దూసుకు వెళ్లిన కారు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అప్పికట్ల వంతెన వద్ద ఒక కాలువలోకి కారు దూసుకెళ్లింది విజయ వాడకు చెందిన ఓ కుటుంబం బాపట్ల సూర్యలంక సముద్ర తీరానికి విచ్చేసి తిరుగు ప్రయాణంలో విజయవాడ వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. అప్పికట్ల గ్రామం వద్ద అదుపు తప్పిన ఈ కారు ఒక్కసారిగా పక్కనే ఉన్న పంట కలలోకి దూసుకెళ్లింది ఈ కారులో భార్యాభర్తలు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం అందింది గమనించిన స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కారును బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు ఈ సంఘటనకు సంబంధించి కారులో ఉన్న భార్యాభర్తలు ఇద్దరు చిన్నారులు క్షేమంగా బయటపడ్డారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అడవిలా మారిన స్మశాన వాటికలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రజల కోసం ప్రభుత్వం శ్మశానవాటికల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించినా,అప్పటి అధికారుల నిర్లక్ష్యం నిర్వహణ లోపాలు వాటిని నిరుపయోగ సముదాయాలుగా మార్చేశాయి. గ్రామ పంచాయతీలు నిర్మించిన అనేక శ్మశానవాటికలు ప్రస్తుతం పాడుబడి, అడవిలాగ మారడంతో ప్రజల్లో తీవ్ర విమర్శలుకు దారి తీస్తున్నాయి. ఒక్కో శ్మశానవాటికకు రూ.12 లక్షలు వ్యయం చేసి నిర్మాణాలు చేపట్టినా, వాటి పనులు పూర్తికాకపోవడం, విద్యుత్ ,నీటి సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వినియోగంలో పెద్ద అడ్డంకిగా మారింది. నాసిరకం పనులు, ప్రణాళికా లోపాలు, పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ వసతులు ప్రారంభం నుంచే సమస్యల్లో చిక్కుకున్నాయి. మండలంలో కవలకుంట్ల, పుల్లలచెరువు గ్రామాల్లో నిర్మించిన శ్మశానవాటికలు గ్రామానికి దగ్గరగా ఉన్నా, పూర్తిస్థాయిలో పనులు జరగక నిరుపయోగంగా నిలిచిపోయాయి. వాడుక లేకపోవడంతో కంపచెట్లు మొలిసి అడవిలా మారిపోయాయి. నీటికి బోర్లు లేకపోవడం విద్యుత్తుకు కనెక్షన్లు ఇవ్వకపోవడం, పనులు పూర్తి చేయక ఇలా ఒక్కో లోపం ప్రజలను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టేసాయి. పథకాలు ప్రజల కోసం కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజాధనం వృథాగా మారిపోయింది అంటూ స్థానికులు మండిపడుతున్నారు. శ్మశానవాటికల వంటి ముఖ్యమైన ప్రజావసరాలు ఇలా పాడుబడిపోవడం మండలంలో చర్చనీయాంశమైంది. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అయిన శ్మశానవాటికలను గుర్తించి వెంటనే సమస్యలను సరిచేసి విద్యుత్, నీటి వసతులు కల్పించి, పనులు పూర్తిచేసి వాడకంలోకి తేవాలి. లేకపోతే లక్షల్లో ఖర్చు చేసిన ధనం పూర్తిగా వృథా అవుతుందని అధికారులను కోరుతున్నారు.



## మహేంద్రనాథ్ జన్మదిన వేడుకలో విద్యార్థుల సందడి

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాల బాయ్స్ హాస్టల్‌లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కుమారుడు మహేంద్ర నాథ్ జన్మదిన వేడుకను విద్యార్థులు, సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, కేక్, స్వీట్స్, ప్రత్యేక భోజనం అందజేయటం జరిగింది.స్కూల్ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని దోగిపర్తి బాలకృష్ణ తెలిపారు. స్కూల్ ఆవరణలో సెంట్రల్ పైకప్పు నిర్మాణాన్ని త్వరలో చేపడతామని మహేందర్ నాథ్ హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. వేడుకలో చల్లారెడ్డి పాలెం గ్రామ టిడిపి అధ్యక్షుడు కీర్తి పూర్ణతో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఉచిత వైద్య సేవలకు సహకారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పమిడాల చెంచయ్య–రాఘవమ్మ మెమోరియల్ ఉచిత వైద్య సేవా కేంద్రానికి రామన్నపేట గ్రామానికి చెందిన పేరిసెట్ల జయప్రసాద్ ఆదివారం రూ.4,000 విలువగల డ్రెస్సింగ్ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా జయప్రసాద్ మాట్లాడుతూ ు "పందిళ్ళపల్లి గ్రామంలో పేదల గాయాలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పమిడాల సుబ్బారావు గారికి సహకారం అందించాలని భావించి ఈ సహాయం చేశాను. నా తండ్రి గాయానికి ఉచితంగా సేవలందించి న్యాయం చేసిన సేవకు గుర్తుగా ఈ చిన్న సహకారం చేయగలిగాను" అని తెలిపారు.తాను ఢిల్లీలో ఉద్యోగరీత్యా ఉన్నా, పేదలకు అందుతున్న ఈ సేవలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని ఆకాంక్షించారు. మరింతమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందాలని కోరారు. కార్యక్రమంలో సోమన కృష్ణ, ఉలిచి శివయ్య, పాలెం శివప్రసాద్ తదితర పేషెంట్లు పాల్గొన్నారు.



## చిన్నగంజంలో బైబిల్ పరీక్ష

చిన్నగంజాం మేజర్‌న్యూస్: అంబేద్కర్ నగర్ పెద్ద చర్చి వద్ద ఆదివారం బాపట్ల, ప్రకాశం జిల్లా స్థాయిలో బైబిల్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 30 మంది హాజరయ్యారని నిర్వాహకుడు బ్రదర్ మేకల మేషక్ బాబు తెలిపారు. బైబిల్ ప్రశ్నాపత్రాలను చిన్నగంజాం గ్రామపంచాయతీ కార్యదర్శి కే.అంజయ్య, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఉద్యోగుల సంఘం సభ్యులు గుంటూరు వినయ్, బొలిమెర విజయ్‌లు ఆవిష్కరించారు. మేషక్ బాబు, మేడికొండ అనిత ఇన్విజిలేటర్లుగా పనిచేశారు. చినగంజం, మార్కాపురం, బాపట్ల, చీరాల ప్రాంతాల నుంచి అభ్యర్థులు పాల్గొన్నారు.



## యువమోర్చా అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలో బంగారు బాబు

బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల పట్టణ యువమోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం బాపట్ల పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద పుట్టిన రోజు10 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్రా రామకృష్ణ, కాకర్ల వెంకటేశ్వర్లు, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు నాసిన మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్‌తో నిలిచిన వరద నీరు



చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ తో ప్రభావంతో ఇళ్ల మధ్య నిలిచిన వరద నీరు ఇప్పటికి తగ్గకపోవడంతో చీరాల పట్టణంలో జాన్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని తొలగించాలని వార్డు ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. చీరాల పట్టణంలోని 31 వ వార్డు జాన్ పేటలోని అంబేద్కర్ స్కూల్ వెనుక ప్రాంతంలో గత నెల రోజుల క్రితం వచ్చిన తుఫాన్ ప్రభావంతో నివాసగృహల మధ్య భారీగా వరద నీరు చేరింది. తుఫాన్ వచ్చి నెలరోజులు గడుస్తున్నప్పటికి ఇప్పటికి వరద నీరు తగ్గలేదని అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు.వరద నీటితో పాటు డ్రైనేజి నీరు కూడా కలిసి ఇళ్ల మధ్య నిల్వ దంతో ఇళ్ళలోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పాములు జర్రులు సైతం ఇళ్లలోకి వస్తున్నాయని భయందోళనకు గురి అవుతున్నారు.మరో పక్క చలి కాలం కావడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ విష జ్వరాల భారిన పడుతున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇళ్ల మధ్య నిలిచినా నీటిని మోటార్ల ద్వారా తొలగింపు చర్యలు చేపట్టి, అనారోగ్యాల భారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం



చీరాల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పరిశీలకులు షారద్ అహర్ అన్నారు.బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం చీరాల పట్టణంలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అధ్యక్షతన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు.సమావేశానికి ముక్య అతిథిగా ఆ పార్టీ ఏఐసీసీ పరిశీలకులు షారద్ అహర్ హాజరయ్యారు.చీరాల పట్టణంలోని పద్మశాలయ కళ్యాణ మండపంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అధ్యక్షతన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి ముక్య అతిథిగా ఆ పార్టీ ఏఐసీసీ పరిశీలకులు షారద్ అహర్ హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కబంధ హస్తాల నుంచి ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్పు గ్రేగోరి, పర్చూరు సమన్వయకర్త జ్యోతి,టౌన్ ప్రెసిడెంట్ గుండాల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలీబాయ్, పాపిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుని కుటుంబానికి అండగా ఉంటాం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘం ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అండ్ ప్రొఫెసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆది వారం ప్రైవేట్ ఉపాధ్యా యుడు నగేష్ బాబు అనారోగ్యంతో మరణించటం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ఆర్థిక సహాయం అందచేశారు. నగేష్ బాబు ఇద్దరు కుమార్తెలకు రూ.1,15,000లు నగదును అసోసియేషన్ తరపున అందజేశారు. ఈ సందర్భంగా పిటిఎ ల్‌పిడబ్ల్యుఎ జిల్లా అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సంఘం ముందుంటుందని తెలిపారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుం దని వివరించారు. జిల్లా కార్యదర్శి కిరణ్, నూరుద్దీన్, మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ, ఉదయ్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## దిత్వా వాయుగుండం అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దిత్వా వాయుగుండం ప్రభావంతో మండలంలోని రైతులను అప్రమత్తం చేయాలని తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయంలో అత్యవసర సమీక్ష సమావేశమును తహసిల్దార్ శ్రీనివాసరావు ఆదివారం సాయంత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందని,లోతట్టు ప్రాంతలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయా గ్రామాల రెవెన్యూ పంచాయతీ అధికారులకు తెలిపామన్నారు.అలాగే విద్యుత్ ఏ ఈ తో అన్ని గ్రామాలలో లైన్మెన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలకు అత్యవసర సౌకర్యార్థం మండల రెవెన్యూ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు రైతులు వరి కోతల హార్వెస్ట్ విధానాన్ని కొన్ని రోజులు పాటు నిలుపుదల చేయాలి. మండల వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాబోవు రెండు మూడు రోజులలో ధాన్యం నిల్వలలో అప్రమత్తం పాటించాలని, వరి కోతల హార్వెస్టింగ్ సత్వరమే నిలుపుదల చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శాంతా లక్ష్మి,సీనియర్ సహాయకులు ప్రసన్న,వీఆర్వోలు,వీఆర్ఏలు పాల్గొన్నారు. అనంతరం భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ ,వెల్లటూరు సైడ్ కాలువలను పరిశీలించారు.భట్టిప్రోలు, పెదపులివర్రు, పల్లెకోన,ఓలేరు, వెల్లటూరు రైతు సేవ కేంద్రాలను రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు.



## తుపానుపై అధికారుల సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: ఎంపీడీవో కార్యాలయంలో రాబోయే సైక్లోన్ వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం గాను అన్ని శాఖలతో సమావేశం నిర్వహిం చారు. వ్యవసాయ శాఖ తరపున రైతులందరూ 5వ తారీఖు వరకు ఎటువంటి కోతల కోయకూడదని కోసిన ధాన్యం సేఫ్టీ ప్లేసులో ఉంచుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఎంపీడీవో శ్రీదేవి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్, మండల వ్యవసాయ అధికారి తిరుమలరావు, ఎంపీడీవో కార్యాలయం సూపరింటెండెంట్ అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

రాచర్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో ఆదివారం ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వారి ఆధ్వర్యంలో స్పందన విద్యాసంస్థల నందు మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు సుమారుగా 450 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. గుండె సంభవించిన వ్యాధులకు 2డి ఏకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షించి అవసరమైన 17 మందికి యాంజియోగ్రామ్ కొరకు హాస్పిటల్కు రెఫర్ చేశారు. ఈ ఉచిత క్యాంపు నందు డాక్టర్ రామేశ్వర రెడ్డి ప్రముఖ గుండె వైద్య నిపుణులు, డాక్టర్ ముకేశ్ రెడ్డి, ఎముకలు, కీళ్ల వైద్యుని నిపుణులు, డాక్టర్ నాగరాజు రెడ్డి జనరల్ ఫిజీషియన్, డాక్టర్ కుషాల రెడ్డి క్యాన్సర్ వైద్య నిపుణులు డ్యూటీ మెడికల్ డాక్టర్స్, జనరల్ మేనేజర్ మాసుల్దార్, రెహమాన్, క్యాన్సర్ యూనిటెడ్ ఓబుళపతి, ఏరియా ఇన్చార్జ్ మధార్వాలి కంటి విభాగం అశోక్ తదితర మెడికల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ప్రకాశం జిల్లాలో రాచర్ల మండలం నందు ఇలాంటి మెగా వైద్యశిబిరం నిర్వహించడం చాలా అరుదుగా జరుగు తుంటాయన్నారు. ఈసందర్భంగా ఉదయానందా హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## పిచ్చయ్యకి టిడిపి నాయకులు ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహ్మదాపురం పంచాయతీకి చెందిన నాలి పిచ్చయ్య ఆదివారం మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులర్పించిన హనుమంతునిపాడు మండలం టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మదాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టిబోయిన గంగరాజు, సంగు బాలరాజు, కొండాపురెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, చింతం వెంకటకొండయ్య, రాష్ట్ర టీడీపీ మహిళా నాయకురాలు శివకుమారి, హైస్కూల్ ఛైర్మన్, చింతం కొండయ్య, వెంకట రంగయ్య, మండల యూనిట్ ఇంచార్జ్ దేవిరెడ్డి రాజరామిరెడ్డి, మండల కార్యదర్శి సుమిత్ర తిరుపతిరెడ్డి, లింగంగుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బూచి కోటిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు బడ్జెట్ రిలీజ్ చేయాలి: నీలం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చాప చుట్టిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్రఅధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాల యంలో నీలం నాగేంద్రరావు విలేకరులతో మాట్లాడారు. దళిత బహుజనుల ఐక్యతను విచ్ఛిన్నం చేయటమే కూటమి ప్రభుత్వ అజెండాగా కనిపిస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఉన్న శ్రద్ధ కూటమి ప్రభుత్వానికి ఎస్సీల సంక్షేమంపై లేదన్నారు. ప్రమోషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న చంద్రబాబు అండ్ కో రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సి యువతకు ఉపాధి కల్పించడంలో మాత్రం నిర్లక్ష్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ, బీసీ సంక్షేమపై చిత్తశుద్ధి ఉంటే, వెంటనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి, ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ నిధులు మురిగిపోకుండా 2026 మార్చి లోపు సబ్సిడీ రుణాల కోసం షార్ట్ టైం యాక్షన్ ప్లాన్ తీసుకొచ్చి, నిధులు ఖర్చు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

# అన్నదాతకు అండగా టిడిపి కూటమి

### వీరభద్రాపురంలో రైతన్న మీకోసం



పామూరు, మేజర్ న్యూస్: అన్నదాతకు అండగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి వీరభద్రాపురం బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్ అన్నారు. మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో ఆదివారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేసి పథకాలపై అవగాహన కల్పించారు.రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన నిధులు నేరుగా జమ కావటం నేపథ్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతు రాజుగా మారేందుకు అనుసరించాల్సిన ఐదు సూత్రాలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్ మాట్లాడుతూ రైతు కోసం చంద్రబాబు పెట్టిన ప్రతి పథకం జీవనాధారం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూనాటి వెంకటేశ్వర్లు, టిడిపి బూత్ ఇంచార్జ్ గొడుగులూరి కిరణ్,వీఆర్వో శివశంకర్, విఏఏ సుప్రజ, టిడిపి నేతలు మోహన్ రావు, పుల్లయ్య, నాగేశ్వరావు, చంద్రశేఖర్, వెంకటలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తున్నారు: సానికొమ్ము



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని వైసిపి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ జనరల్ సెక్రెటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక 11వ వార్డులో రాష్ట్ర వాలంటీర్ విభాగం కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, సింగారెడ్డి వెంకటే శ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల పత్రాలను ఆదివారం సాని కొమ్ము శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన పేదవారికి చదువులు భారంగా మారుతాయన్నారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణారెడ్డి, వైకాపానాయకులు జి శ్రీనివాసులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పృథులగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కీలక సమావేశం




పొదిలి, మేజర్ న్యూస్ :వృదుల గిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పరిరక్షణ సమితి ఆదివారం స్థానిక మంజునాథ కళ్యాణ మంటపం నందు కన్వీనర్ యక్కలి శేషగిరిరావు అద్యక్షతన కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. డిసెంబర్ 4వ తేదీన కరపత్రం ఆవిష్కరణ, డిసెంబర్ 6వ పొదిలి వెంకటేశ్వరస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజ, అనంతరం సంతకాలు సేకరణ , 8న మున్సిపల్ కమిషనర్ నుంచి రాష్ట్రపతి వరకు వినతి పత్రాలు పంపుట, డిసెంబర్ చివర్లో వేలాదిమంది ప్రజలతో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించాలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి నిర్ణయం వెనక్కి తీసుకోనే వరకు ఉద్యమం కొనసాగుతుందని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కెవి రమణా రెడ్డి, ఉడుముల వరమ్మ, సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, షేక్ నూర్జహాన్, ముల్లా ఖాదర్ భాషా, జి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పొల్లా నరసింహ యాదవ్, సిపిఐ నాయకులు కెవి రత్నం, బిజెపి నాయకురాలు బెల్లంకొండ విజయలక్ష్మి, కమిటీ సభ్యులు సామి పద్మావతి, తూము బాలిరెడ్డి, రాంబాబు, భూమ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మనాయుడు దశదిన కర్మలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన జిల్లా జడ్జి, హైకోర్టు న్యాయవాది గంగినేని లింగమూర్తి ఇందిర ప్రియదర్శిని, లింగమూర్తి తండ్రి గంగినేని బ్రహ్మనాయుడు దశదినకర్మ ఆదివారం వేంపాడు గ్రామంలో జరిగగ బ్రహ్మనాయుడు చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు బ్రహ్మనాయుడు గుర్తుగా వారి ఇంటి దగ్గర మొక్కలన్ని నాటారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఆంధ్ర మాలాద్రి, సిహెచ్ గంగయ్య, నరసింహారావు, జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి షేక్ మాబు, జిల్లా జడ్జీలు, జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు, పెంట్యాల హనుమంతరావు, తోట తిరుపతరావు, తాండవ రంగారావు, వేల్లంపల్లి ఆంజనేయులు, బోడపాటి హనుమంతరావు, సందు వెంకటేశ్వర్లు, పంట ఏడుకొండలు, గాలి వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయ వాదులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య. తదితరులు పాల్గొన్నారు.

## దర్శి తాలూకా యూనిట్ ఎన్నికలు ఏకగ్రీవం



దర్శి, మేజర్‌న్యూస్: ఎపి యన్‌జిఓ అసోసియేషన్ దర్శి తాలూకా యూనిట్ ఎన్నికల నామినషన్ల ప్రక్రియ ఆదివారం దర్శి యన్‌జిఓ హోమ్‌లో జరిగినవి. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు ఒక్కో అభ్యర్థి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, పొదిలి తాలూకా అధ్యక్షులు యల్.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ ఎన్నికలలో దర్శి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులుగా బిజెయస్ హెరాల్డ్, ఆప్తాల్మిక్ ఆఫీసర్, పిహెచ్‌సి, దొనకొండ, సహాధ్యక్షులుగా వై.ప్రభుదాస్, సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి, ముండ్లమూరు, ఉపాధ్యక్షులగా పి.వేంకటేశ్వర రావు, జూనియర్ అసిస్టెంట్, యన్‌యస్‌పి డివిజన్, బివియస్ నాగరాజు, సీనియర్ అసిస్టెంట్, యన్‌యస్‌ఓ అండ్ యం డివిజన్, షేక్ గౌసియా, హెడ్ నర్స్, సిహెచ్‌సి, కె.లక్ష్మీ దేవి, సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి చందలూరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరి కొందరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కామ్రేడ్ ఎల్.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారిగా పొదిలి తాలూకా యూనిట్ కార్యదర్శి షేక్ సంధాని బాషా, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షులు కామ్రేడ్ యం.వేంకటేశ్వర రావు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రస్తుత జిల్లా కోశాధికారి కె.శివ కుమార్, దర్శి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు తోట శ్రీనివాసు, బి.కృష్ణ కిషోర్, ఒంగోలు పట్టణ కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, అద్దంకి తాలూకా యూనిట్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్, కార్యదర్శి జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.